

కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజ్ గారు
విశ్వంవాయిస్ మేనేజింగ్ డైరెక్టర్

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 83 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 3 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

## భారత్‌కు పుతిన్ !

### ఉక్రెయిన్‌పై మాట్లాడతారా?



**న్యూఢిల్లీ విశ్వంవాయిస్ న్యూస్ :** దాదాపు మూడేళ్ల కిందట ఉక్రెయిన్ పై యుద్ధం మొదలుపెట్టిన దగ్గర నుంచి రష్యా అధ్యక్షుడు బయట దేశాల్లో కాలుపెట్టలేదు. ఉత్తర కొరియా వంటి మిత్ర దేశంలో, ఆ తర్వాత పాత సోవియట్ యూనియన్ కాలం నాటి దేశాల్లో మాత్రమే పుతిన్ పర్యటనలు చేశారు. ఇక ఏ ఇతర దేశానికీ ఆయన వెళ్లలేదని చెప్పవచ్చు. మోదీ, జింగ్ పిన్ వెళ్లినా భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జింగ్ పిన్ లు మాత్రం రష్యాలో పర్యటించారు. అయితే, రష్యాకు పూర్తి మద్దతుదారైన జింగ్ పిన్ ఉక్రెయిన్ లో మాత్రం కాలుపెట్టలేదు. మోదీ అలా కాదు.. మొదట రష్యాలో, ఆ తర్వాత ఉక్రెయిన్ లో పర్యటించారు. ఆయా దేశాల అధ్యక్షులు పుతిన్, జెలెన్ స్కీలను భారత్ లో పర్యటించాలని ఆహ్వానించారు. పుతిన్ కు అయితే భారత్ కు రమ్మంటూ ఆహ్వాన లేఖ కూడా రాశారు. ఉక్రెయిన్ విషయంలో తమది

మిగతా 2

## రాజ్యాంగంపై చర్చ

### కాంగ్రెస్.. కెలికి తిట్టించుకోవడమేనా?!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగానికి గత నెల నవంబరు 26తో 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదిం చింది అదే రోజు కావడంతో 75 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించు

మిగతా 2

## మోడీ మీకిది తగునా!

### పేద వాళ్ళ డబ్బులు బిలియనీర్స్ కి ఇస్తారా ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదల నుండి పన్నుల ద్వారా వసూలు చేసిన డబ్బులను పెద్దలకు బిలియనీర్లకు ఇస్తోంది అని అంటున్నారు. రాజకీయ పరిశీలకులు, ఆర్థిక విశ్లేషకులు కూడా ఇదే విషయం స్పష్టం చేస్తున్నారు. పన్నుల రాయితీలను బడా వ్యక్తులకు ఇస్తూ పేదలకు మాత్రం న్యాయం చేయడం లేదని అంటున్నారు. ఇక

మిగతా 2




## మందుబాబులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో మందుబాబులకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. గత ప్రభుత్వంలో ఎక్కువ రేట్లకు నాసిరకం మద్యం కొనుగోలు చేసి తాగలేక ఇబ్బందులు పడ్డ వారికి కూటమి ప్రభుత్వం వచ్చీ రాగానే శుభవార్త చెప్పింది. పాత బ్రాండ్లన్నింటినీ తిరిగి తీసుకురావడంతో పాటు రేట్లు తగ్గించి అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీంతో పాటు ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం మారినా మద్యం రేట్లు తగ్గలేదని జనం నుంచి వస్తున్న విమర్శల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త ఎక్సైజ్ విధానం ప్రకారం ప్రభుత్వం తాజాగా మద్యం షాపులను లాటరీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించింది. అయితే వారు ఇష్టారాజ్యంగా ఎమ్మార్పీని మించి ధరలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు టికెట్లు అమ్మే వారిపై కొరడా ఝుళిపించింది. మద్యం అక్రమాల వ్యవహారాల్లో భారీ జరిమానాలు విధిస్తూ ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే ఐదు లక్షలు జరిమానా విధించనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. రెండోసారి

మిగతా 2

## చంద్రబాబును కలిసిన పవన్

### రేషన్ నుంచి పుష్ప వరకూ చర్చ ?



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని ఇవాళ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన ఉండవల్లి నివాసానికి వెళ్లి కలిశారు. మధ్యాహ్నం భోజనం తర్వాత ఇరువురు నేతలు కలిశారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలతో పాటు పవన్ ఢిల్లీ, కాకినాడ పోర్టు పర్యటనలు

మిగతా 2

### ఏడాది పాలనలో రేవంత్

## మార్క్ రికార్డు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ ఏడాది పాలన పూర్తవుతోంది. కాంగ్రెస్ లో ప్రవేశించిన నాటి నుంచి రేవంత్ సీఎం అయ్యే వరకూ రేవంత్ విశ్రమించలేదు. ముఖ్యమంత్రి అయిన తరువాత తన దైన ముద్ర కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సామాన్యుడికి మేలు చేయాలనే పార్టీ నాయకత్వం ఆదేశంతో నిర్ణయాలు అమలు చేసారు. అటు పార్టీ, ఇటు ప్రభుత్వం సమన్వయం చేసుకుంటూ తన నాయకత్వ సమర్ధత నిరూపించారు. హైకమాండ్ అంచనాలు.. తెలంగాణ ప్రజల

మిగతా 2

### జగన్ అంతటి ఆర్థిక నేర ఘనుడు

## మరొకరు ఉండరు

### పాపాల జగన్‌కు సన్మానాలు... శాలువాలు ఎందుకు..? ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జగన్ అంతటి ఆర్థిక నేర ఘనుడు మరొకరు ఉండరని, ఆర్థిక నేరాల్లో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన ఘనుడు జగన్ మోహన్ రెడ్డి అని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ఐదేళ్ల పాలనలో ప్రతి సంక్షేమ పథకంలోనూ అవినీతి జరిగిందని ఆరోపించారు. జగన్ ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దుచేశారని ధ్వజమెత్తారు. పేద, మధ్యతరగతి రోగులకు వైద్యాన్ని దూరం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు లోటును 2014 -19 ఐదేళ్లలో మిగులు విద్యుత్‌గా మార్చిన ఘనత చంద్రబాబుది అని ప్రశంసించారు. గత చంద్రబాబు పాలనలో విద్యుత్ చార్జీలను పెంచకపోవడమే కాకుండా నాణ్యమైన విద్యుత్తును అందించామని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో సంపద సృష్టించి ఉంటే తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను ఎందుకు

### జగన్ రెడీ...

## క్యాడర్ రెడీనా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జగన్ దాదాపు ఆరు నెలల తరువాత జనంలోకి రావాలని చూస్తున్నారు. దీని కోసం ఆయన మంచి ముహూర్తమే పెట్టుకున్నారు. 2025 సంక్రాంతి పండుగ తరువాత జిల్లాల పర్యటన చేస్తాను అని జగన్ తాడేపల్లిలోని పార్టీ కేడర్ మీటింగులో ప్రకటించారు. ప్రతీ జిల్లాలో రెండు రోజులు పాటు ఉంటాను అంటున్నారు. అలా ఏకంగా 50 రోజుల పాటు ఏపీలోని 26 జిల్లాలను చుట్టి రావాలని జగన్ చూస్తున్నారు. అంతే కాదు క్యాడర్ కి తాను అండగా

### అర్జీలను అత్యంత నాణ్యతతో

## పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత నాణ్యతతో పరిష్కరించాలని

### మీరు సముద్రంలో

## హడావిడి చేయడం కాదు

### షర్మిల కీలక వ్యాఖ్యలు!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ పోర్ట్ కేంద్రంగా అక్రమంగా రేషన్ బియ్యం విదేశాలకు తరలిపోతుందనే వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. పోర్ట్ లో రేషన్ బియ్యంతో ఉన్న షిప్ లలో ఒకటి ఏపీ ఆర్థిక మంత్రి వియ్యంకుడిది





### నయన మనోహరం...

## 12వ మహాకుంభాభిషేకం !



- భక్తులతో కిటకిటలాడిన శివాలయం
- భక్తులతో కిక్కిరిసిన జాతీయ రహదారి
- 651 కలశాలు, 651 సువాసినీలతో గ్రామోత్సవం
- ఆలయం ముందు జాతీయ రాదారిపై భారీ అన్నదానం
- శివనామ స్మరణతో మార్మోగిన కత్తిపూడి
- విజయవంతమైన మహా కుంభాభిషేకం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ హిందూ భక్త జనావళికి అత్యంత పవిత్రమైన, ప్రీతికరమైన కార్తీక మాసం కార్తీక అమావాస్య మహా పర్వ దినాన్న మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవోపేతంగా భక్త జనుల నేత్రపర్వంగా జరిగింది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని రావికంపాడు రోడ్డు కూడలిలో వెలసిన శ్రీశ్రీశ్రీ విశాలాక్షీ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మంచాల సత్యనారాయణ, ఆయన

# ఎడిటర్ వాయిస్

## కాంగ్రెస్‌కు 'మహా' పాఠం

రాజకీయంగా ఆర్థికంగా దేశంలో అత్యంత కీలక పాత్ర వహించే మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు బిజెపి, ఎన్‌డిఎలకు అమితానందం కలిగిస్తే కాంగ్రెస్, 'ఇండియా' వేదికకు తీవ్ర నిరుత్సాహానికి గురిచేశాయి. నవంబరు 20న పోలింగ్ ముగిసిన ఈ రాష్ట్రంలో ఫలితాలు 23వ తేదీన వెలువడ్డాయి. సాధారణ అంచనాలు ఎగ్జిట్ పోల్స్ లెక్కలు తారుమారయ్యాయి. బిజెపి, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి చీలిక వర్గాలతో ఏర్పడిన పాలక మహాయుతి కూటమి 288 స్థానాలలో 230 పైగా తెచ్చుకుని ఘన విజయం సాధించింది. బిజెపికి 132, ఏక్‌నాథ్ షిండే శివసేనకు 57, అజిత్ పవార్ ఎన్‌సిపిఎ కి 41 వచ్చాయి. మరోవైపున ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్ థాకరే), ఎన్‌సిపి (శరద్ పవార్) లతో కూడిన మహా వికాస్ అగాఢీ కూటమి పార్టీలలో ఏ ఒక్కటీ ప్రతిపక్ష హెూదా కూడా పొందలేకపోయాయి. నిజానికి సేన, ఎన్‌సిపి మూల సంస్థలు ఎంవిఎలో వున్నా పోటీ నేతలతో చీలిపోయిన వర్గాలే అధిక స్థానాలతో వీళ్లను వెనక్కు నెట్టేశాయి. ఆరు మాసాల కిందట జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఎంవిఎ 30 స్థానాలు తెచ్చుకుని సంచలనం సృష్టించింది. మహాయుతి కేవలం 17 స్థానాలకే పరిమితమైంది. అదే సమయంలో రెండు కూటముల మధ్య ఓట్ల తేడా కేవలం 0.4 శాతం మాత్రమే వుండటం వల్ల శాసనసభ ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభ ఓటింగులో జాతీయ రాజకీయ కోణాలు ప్రధానంగా పని చేస్తాయి. శాసనసభ ఎన్నికలు రాష్ట్రాలను బట్టి జరుగుతాయి. అక్కడ ఎక్కువ స్థానాలు వచ్చినా అసెంబ్లీ వ్యవహారం భిన్నంగా వుండొచ్చని గతంలో చాలా సార్లు రుజువైంది. అందుకే 'ఇండియా' వేదిక, ప్రత్యేకించి ప్రధాన పాత్ర వహించే కాంగ్రెస్ వాస్తవికత చూపించాలని పరిశీలకులు, భాగస్వామ్య పక్షాలు పదేపదే హెచ్చరిస్తూ వచ్చాయి. హర్యానాలో లోక్‌సభ ఎన్నికలలో సరిసమానంగా సీట్లు తెచ్చుకుని అధికారంలోకి రావడం ఖాయమని హడావుడి చేసిన కాంగ్రెస్ ఘోరంగా దెబ్బతిన్న అనుభవం పని చేస్తుందని భావించారు. లౌకిక శక్తుల ఐక్యతకు సర్దుబాట్లకు ప్రాధాన్యతనివ్వకపోవడమే హర్యానాలో కాంగ్రెస్ ఓటమికి కారణమని తేల్చి చెప్పారు. దీనికి అంతర్గత అనైక్యత కూడా తోడై పరాజయం తీవ్రమైంది. మహారాష్ట్రలోనైనా అలాంటివి మార్చుకోకపోగా అంతకంటే ఘోరంగా దెబ్బతినడం వారికే దిగ్భ్రాంతి కలిగించింది. శివసేనపై ఉద్ధవ్ థాకరే పట్టు సడలిందా, ఎన్‌సిపి కౌటిల్యుడు శరద్ పవార్ ప్రభ తగ్గిందా వంటి ప్రశ్నలూ ముందు నిలిచాయి. మరోవైపు అంత విజయం సాధించిన బిజెపి కూటమి కూడా ముఖ్యమంత్రి ఎంపిక పూర్తి చేసుకోలేకపోవడం బట్టి రాజకీయ సవాళ్లు అర్థమవుతాయి. ఇప్పటికే షిండే అలిగి ఊరెళ్లిపోయారు. అయితే ఏదోవిధంగా అవసరమైతే షిండేను తప్పించైనా సరే బిజెపి దేవేంద్ర ఫడ్నవిస్‌కే పదవి కట్టబెడుతుందని అందరికీ తెలుసు. ధృతరాష్ట్ర కౌగిలిలా బిజెపితో మరీ ముఖ్యంగా మోడీతో అంటకాగిన వారు ఆఖరుకు ఏమవుతారో చెప్పే ఉదాహరణ షిండే. అయినా తెలుగునాట కొందరు నేతలు అందుకు ఆరాటపడుతున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. మహారాష్ట్రలో ఎంవిఎ సీట్ల సర్దుబాటు చర్చల నుంచి నియోజక వర్గాల కేటాయింపు వరకూ అస్తవ్యస్తంగానే జరిగింది. మూడు ప్రధాన పార్టీలే తేల్చుకోలేకపోగా వామపక్షాలు, ఇతర లౌకిక పార్టీలతో సకాలంలో సరైన చర్చలే జరగలేదు. మరోవైపు బిజెపి ఎలాగైనా లోక్‌సభ ఫలితాలను మార్చి అధికారంలోకి రావడమే ఏకైక ధ్యేయంగా వ్యవహరించింది. చివరి మాసాలలో 'లడ్కీ బహెన్ యోజన' వంటి పథకాలను ప్రకటించి రూ.1500 ఆగమేఘాల మీద బదిలీ చేసింది. ఎంవిఎ రూ.3000 ఇస్తామని వాగ్దానం చేసినా అధికారంలో వుండి తక్షణం ఖాతాల్లోకి పంపించారు గనక ఎక్కువ పనిచేసిందని చెబుతున్నారు. దీనికి తోడు కుల, మత ప్రచారాలను మహాయుతి నేతలు దారుణంగా సాగించారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## రాజ్యాంగంపై చర్చ

కున్నారు. అయితే.. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకుని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని విపక్ష పార్టీలు.. పార్లమెంటు ఉభయ సభల్లోనూ.. రెండురోజుల పాటు రాజ్యాంగంపై చర్చకు పట్టుబడుతున్నాయి. ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలోను, 16, 17న రాజ్యసభలోనూ రాజ్యాంగంపై చర్చించేందుకు ఉభయ సభలు అంగీకరించాయి. ఈ మేరకు తాజాగా ప్రతిపక్ష సభ్యులతో జరిగిన చర్చలో అంగీకారం తెలిపాయి. అయితే.. ఈ చర్చల అనంతరం.. ఉభయ సభల్లోనూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సుదీర్ఘంగా ప్రసంగించనున్నారు. ఇదీ.. ఇప్పుడు అసలు చర్చ.

## మోడీ మీకిది తగునా!

జూలై నుంచి సెప్టెంబర్ వరకూ చూస్తే ఈ ఆర్థిక సంవత్సరం రెండవ క్వార్టర్ లో జీడీపీ గ్రోత్ రేట్ దారుణంగా పడిపోయింది. ఇది పాయిట్ ఫైవ్ పెర్సెంట్ తగ్గిపోయింది. దీని వల్ల వార్షికంగా చూస్తే జీడీపీ గ్రోత్ రేట్ కూడా 6.5 శాతమే ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేవలం గ్రోత్ రేట్ పడిపోవడమే కాదు ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ లో కూడా రేట్ పడిపోయింది. దానికి ఉదాహరణగా హిందూస్థాన్ యూనీ లివర్, మారుతీ లాంటి కంపెనీలు ఇప్పటికే నివేదికలు చూపిస్తున్నాయి. మా వస్తువుల అమ్మకాలు తగ్గిపోయాయని కూడా ఈ సంస్థలు పేర్కొంటున్నాయి. కేవలం లగ్జరీ ఉత్పత్తులు, హై అండ్ ప్రోడక్ట్స్ మాత్రమే అమ్ముడుపోతున్న నేపథ్యం ఉంది. కార్ల అమ్మకాలు అయినా రియల్ ఎస్టేట్ రంగం అయినా ఖరీదైన వస్తువులే అమ్ముడు పోతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలో కాస్ట్లీ విల్లాస్ కే ఎక్కువ అమ్మకలౌ కనిపిస్తున్నాయి.

## భారత్‌కు పుతిన్ !

శాంతి పక్షమని.. రష్యా, ఉక్రెయిన్ పక్షం కాదని మోదీ పునరుద్ఘాటిస్తున్నారు. అవసరమైతే రెండు దేశాల మధ్య చర్చలకు చొరవ చూపుతామని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలోనే పుతిన్ తో రష్యాలోని కజన్ లో 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో భేటీ అయ్యారు మోదీ. ద్వైపాక్షిక చర్చల తర్వాత భారత్ లో పర్యటించాలని ఆహ్వానించారు. జూలైలోనూ మోదీ రష్యా వెళ్లారు. పుతిన్ ను ఆలింగనం చేసుకున్నారు. దీనిపై జెలెన్ స్కీ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ఉక్రెయిన్ వెళ్లినప్పుడు ఆయననూ ఆలింగనం చేసుకున్నారు. పుతిన్ కు పిలుపందింది.. తమ అధ్యక్షుడిని భారత్ లో పర్యటించాల్సిందిగా మోదీ పంపిన ఆహ్వానం తమకు అందిందని రష్యా రాయబార కార్యాలయం పేర్కొంది. 2025 ప్రారంభంలో తేదీలు ఖరారు చేస్తామని రష్యా అధ్యక్ష భవనం తెలిపింది. ఏటా ఒకసారి సమావేశం కావాలని పుతిన్-మోదీ ఇప్పటికే అంగీకరించారు. అందుకే ఈసారి పుతిన్ భారత్ వస్తున్నట్లు రష్యా చెప్పింది. గణతంత్ర వేడుకకేనా? పుతిన్ గతంలో భారత గణతంత్ర వేడుక (జనవరి 26)కు ఓసారి హాజరయ్యారు. ఏనుగు మీద ఊరేగించడంతో బాగా సంతోషించారు. రష్యాలో ఏనుగులు ఉండవు కాబట్టి.. పుతిన్ ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఇక ఇప్పుడు ఉక్రెయిన్ యుద్ధంపై మరింత ఆందోళన, అంతర్జాతీయ అస్థిరత నెలకొనగా పుతిన్ భారత్ కు వస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## మార్క్ రికార్డు

ఆశలు నెరవేర్చే క్రమంలో రేవంత్ ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. కానీ, ఏడాది కాలం లోనే తెలంగాణలో కొత్త రికార్డులు నెలకొల్పారు. సక్సెస్ రేటు ఎంత ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వ కొలువు తీరి ఏడాది పూర్తవుతోంది. ఈ ఏడాదిలో సీఎం గా రేవంత్ సక్సెస్ రేటు ఎంత అనే చర్చ మొదలైంది. రాజకీయంగానే కాదు..ప్రభుత్వాధినేత గానూ రేవంత్ తన మార్క్ నిరూపించుకున్నారు. మంత్రివర్గ సహచరులు.. తన టీం తో కలిసి కొత్త విజయాలు నమోదు చేసారు. ఏడాది కాలంలో రేవంత్ సాధించిన విజయాలను తెలంగాణ సీఎంఓ అంశాల వారీగా వెల్లడించింది. దేశంలో ఏ రాష్ట్రంలో.. ఎప్పుడూ చేయని విధంగా .. ఆర్థిక కష్టాలు ఉన్నా ఒకే విడతలో రూ 2 లక్షల వరకు రుణ మాఫీ చేసి కొత్త రికార్డు నెలకొల్పారు. అదే విధంగా దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత అతి తక్కువ సమయంలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్ ప్రభుత్వానికే దక్కింది.

## గుడ్ న్యూస్ !

అదే తప్పు చేస్తే మద్యం దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మద్యం దుకాణం పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఐదు లక్షల జరిమానా విధిస్తారు. ఇదే తప్పు రెండోసారి చేస్తే దుకాణం లైసెన్స్ రద్దుకు నిర్ణయించారు. ఏపీ ఎక్సైజ్ చట్టం సెక్షన్ 47(1) ప్రకారం ఈ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇదే నిబంధన కింద బార్ లైసెన్సులకూ వర్తిస్తాయని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు.

## చంద్రబాబును కలిసిన పవన్

రేపటి కేబినెట్ భేటీలో చర్చించే అంశాలు ఇలా పలు విషయాలపై ఇద్దరూ చర్చిస్తున్నారు. అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాకపోయినప్పటికీ.. పుష్ప సినిమా టికెట్ల రేట్ల పెంపు అంశం కూడా వీరు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాజాగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర నేతల్ని కలిసి వచ్చారు. అలాగే కాకినాడ పోర్టుకు వెళ్లి రేషన్ బియ్యం అక్రమ రవాణాను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులపై నిప్పులు చెరిగారు. దీంతో పాటు కాకినాడ పోర్టులో పట్టుకున్న దక్షిణాఫ్రికా షిప్ స్టెల్లా ఎల్ 1 భవిష్యత్తుపైనా వీరిద్దరూ చర్చించారు. కాకినాడ పోర్టులో జరుగుతన్న అక్రమాల చిట్టా, అధికారుల తీరుపైనా చంద్రబాబుకు పవన్ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీలో కాకినాడ పోర్టులో పట్టుకున్న నౌకపై తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ టూర్ లో కేంద్రం ముందు తాను పెట్టిన ప్రతిపాదనలు, వాటిపై చేయాల్సిన ఫాలో అప్ వంటి అంశాలు చర్చించినట్లు సమాచారం. అలాగే రాష్ట్రంలో త్వరలో జరిగే రాజ్యసభ ఎన్నికల్లో సీట్ల కేటాయింపు, నామినేటెడ్ పదవులపైనా ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. చంద్రబాబుతో భేటీ తర్వాత పవన్ ఏమీ మాట్లాడకుండానే వెళ్లిపోయారు.

## క్యాడర్ రెడీనా ?

ఉంటున్నాను అన్న సంకేతాలు పంపించాలని కూడా చూస్తున్నారు. అయితే జగన్ ముహూర్తం పెట్టేశారు. కానీ క్యాడర్ రెడీగా ఉందా అన్నదే చర్చ గా ఉంది. ఎందుకంటే ప్రస్తుతం వైసీపీ క్యాడర్ పూర్తిగా డీమోరలైజ్ అయి ఉంది. వారి మీద వరస పెట్టి కేసులు పడుతున్నాయి. అంతే కాదు కూటమి అధికారంలో ఉంది. దాంతో గ్రామాలలో మండలాలలో వారిదే ఆధిపత్యం గా ఉంది. దాంతో వైసీపీ క్యాడర్ ఫుల్ సైలెన్స్ మోడ్ లో ఉంది. ఎందుకొచ్చిన తంటా అన్నట్లుగా ఉన్నారు దీని కంటే ముందు చూస్తే 2019 నుంచి కూడా వైసీపీ క్యాడర్ లో మునుపటి ఉత్సాహం లేదు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అన్న ఆనందం వారిలో ఎక్కడా కనిపించలేదు. వైసీపీ అధినాయకత్వం కూడా వారిని పూర్తిగా పక్కకు పెట్టేసింది. దాంతో వారు పూర్తి నిరాశ నీడలోకి వెళ్ళిపోయారు. దాని ప్రభావం 2024 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఇపుడు చూస్తే ఆరు నెలల కూటమి పాలనలో వైసీపీ క్యాడర్ బాగా టార్గెట్ అయ్యారు. ఎమ్మెల్యేలు మంత్రులుగా పనిచేసిన వారు తన సొంత బిజినెస్ తో బిజీగా ఉన్నారు. పార్టీ అధికారంలో ఉన్నపుడు కూడా వారు చేరదీసింది లేదు. ఇపుడు అసలు గాలికి వదిలేశారు. దాంతో వైసీపీ క్యాడర్ నీరసించి పోయి ఉంది. అధికారంలో ఉన్న పార్టీకి ఎందుకు ఎదురెళ్లడం అన్న ధోరణి కూడా ఏర్పడింది. గట్టిగా చెప్పాలీ అంటే వారిలో ఫైర్ అన్నది లేకుండా పోయింది. దానికి కారణం వైసీపీ అధినాయకత్వం స్వయంకృతం అని అంటున్నారు. ఈ నేపథ్యంలో జగన్ జిల్లాల టూర్ కి వస్తే జెండా ఎత్తే వారు ఎవరు వెంట నడిచే వారు ఎవరు అన్న చర్చ సాగుతోంది. మరో వైపు చూస్తే వైసీపీ అధినాయకత్వం జిల్లాలకు అధ్యక్షులను నియమించింది. అలాగే చాలా చోట్ల అసెంబ్లీలకు ఇంచార్జిలను నియమించింది. అయితే వారిలో కూడా అత్యధిక శాతం యాక్టివ్ గా లేరు అని అంటున్నారు. మరి నాయకులలోనే జోష్ లేనపుడు క్యాడర్ లో ఎలా వస్తుంది అని అంటున్నారు. ఇక సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద పెడుతున్న కేసులు కానీ గ్రామాలలో టార్గెట్ చేసి మరీ వైసీపీ వారి మీద జరుగుతున్న దాడులు కానీ వైసీపీ నేతల నుంచి ఏ మాత్రం సహకారం అందకపోవడంతో క్యాడర్ అయితే పూర్తిగా డీలా పడింది అని అంటున్నారు. ఈ నేపథ్యంలో జగన్ జిల్లాల టూర్లకు వస్తే మునుపటి సందడి కనిపిస్తుందా అన్నది అయితే చర్చగా ఉంది. జగన్ అంటే జన సందోహం అన్న మాట ఉంది. ఆయన ఎన్నికల్లో గెలవవచ్చు లేదా ఓటమి పాలు కావచ్చు. కానీ జనం మాత్రం ఆయనకు ఎపుడూ వెంట ఉంటూ వస్తున్నారు. అలాగే క్యాడర్ కూడా జగన్ తో గతంలో పెద్ద ఎత్తున ఉంటూ వచ్చింది. అలాంటిది ఇపుడు క్యాడర్ కనుక అనుకున్నంత స్థాయిలో కనిపించకపోతే అది ఇబ్బంది అవుతుందేమో అన్న చర్చ కూడా సాగుతోంది.

## వైసీపీ ముందడుగు

పార్టీ ప్రభుత్వం వెనక్కి తగ్గట్లేదు. ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేసింది. ఉక్కును ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడి ఇనుము, బొగ్గు సరఫరా స్తంభించిపోవడంతో అనేక అనుమానాలకు తెర తీసినట్టయింది. విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని వందశాతం మేర ప్రైవేటీకరించి తీరుతామంటూ గతంలో కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. దాన్ని విక్రయించే దిశగా అడుగులు వేసింది. ఈ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి విశాఖపట్నం సహా రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఇదివరకు రాజకీయ పార్టీలు నిర్వహించిన ప్రదర్శనలను గానీ, ఆందోళనలను గానీ కేంద్ర ప్రభుత్వం బేఖాతర్ చేస్తూ వచ్చింది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ప్రయత్నాలను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవంతంగా అడ్డుకున్నారు. ఫలితంగా ప్రైవేటీకరణ ముందుకు సాగలేదు. ఇప్పుడు ఏపీలో ప్రభుత్వం మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. మిత్రపక్షాల సహకారంతో ఏపీలో తామే అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో విశాఖపట్నం ఉక్కు కర్మాగారం విక్రయ ప్రయత్నాల్లో వేగం పెంచింది కేంద్ర ప్రభుత్వం. శరవేగంగా ప్రైవేటుపరం చేయడానికి పావులు కదుపుతోంది. వీలైనంత వేగంగా దీన్ని విక్రయించాలనే పట్టుదలను ప్రదర్శిస్తోంది. దూకుడు పెంచింది. ఇందులో భాగంగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డీ కుమారస్వామి.. ఈ ఏడాది జులైలో విశాఖపట్నానికి వచ్చారు కూడా. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఆయా చర్యలన్నీ కూడా స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించడానికేననే అభిప్రాయాలు కార్మికుల్లో బలంగా నాటుకుపోయాయి. ఈ పరిస్థితుల మధ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగింది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ దిశగా ఓ అడుగు ముందుకేసింది. ప్రైవేటీకరణ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కేంద్రానికి డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్లమెంట్ హౌస్‌లో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డీ కుమారస్వామిని కలిసి వినతిపత్రం అందించింది. కుమారస్వామిని కలిసిన వారిలో వైసీపీ ఎంపీలు వీ విజయసాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథ రెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, డాక్టర్ మద్దిల గురుమూర్తి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, తనూజా రాణి ఉన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి ఎంత ప్రతిష్ఠాత్మకమో వివరించారు. గతంలో జరిగిన ఉద్యమాల గురించి వివరించారు.

## హడావిడి చేయడం కాదు

ఉందని.. దాన్ని పవన్ కల్యాణ్ ఎందుకు సీజ్ చేయలేదని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో షర్మిల స్పందించారు. అవును కాకినాడ పోర్ట్ కేంద్రంగా విదేశాలకు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారంటూ తెరపైకి వచ్చిన ఆరోపణల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం పెద్ద మాఫియా అని.. ఇది జాతీయ స్థాయి కుంభకోణం అని.. దీనిపై సిట్ లేదా సీబీఐ ఎంక్వైరీ వేయాలని చంద్రబాబు, పవన్ లను షర్మిల డిమాండ్ చేశారు. తాజాగా ఈ వ్యవహారంపై ఎక్స్ వేదికగా భారీ పోస్ట్ పెట్టిన ఏపీ పీసీసీ చీఫ్... రాష్ట్రంలో పీడీఎస్ రైస్ విదేశాలకు తరలించడం పెద్ద మాఫియా అని.. ఇదో జాతీయ స్థాయి కుంభకోనం అని.. పేదల పొట్టకొట్టి రూ.48 వేల కోట్ల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేసిన దోపిడీ అని.. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా ఈ వ్యవహారం సాగిందని అన్నారు. రేషన్ బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందని.. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉందని.. ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్లు మూసుకుందని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల విమర్శించారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయ్యిందంటే మన చెక్ పోస్టుల పని తీరు ఎంటో అంచనా వేయొచ్చని.. ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చని.. అక్రమ బియ్యాన్ని పట్టుకునేందుకు మీరు బోట్లూ వేసుకొని సముద్రంలో హడావిడి చేయడం కాదు.. నిజాలు నిగ్గు తేల్చండి అని అన్నారు. ఇందులో భాగంగా... మూడేళ్లలో 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు..? దీని వెనకున్న బియ్యం దొంగలెవరు..? రూ.48 వేల కోట్లు ఎవరెవరు తిన్నారు..? అప్పటి ప్రభుత్వ పెద్దలకు బియ్యం మాఫియాతో సంబంధాలు ఉన్నాయా..? మిల్లర్ల చేతివాటం ఉందా..? రేషన్ డీలర్ మాయాజాలమా..? నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉందని అన్నారు.

## పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఇంచార్జ్ డిఆర్ఓ మదన్మోహన్రావు, పిడి డిఆర్డిఏ డాక్టర్ శివశంకర ప్రసాద్, పిడి డ్వామా మధుసూదన్, ఐ డి ఐ సి డి ఎస్ ఝాన్సీ రాణి పాల్గొని ఫిర్యాదుదారుల నుంచి 130 అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని.. ప్రజలు సమర్పించిన అర్జీలను అత్యంత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులందరూ గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి తప్పకుండా వ్యక్తిగతంగా అర్జీలను ఓపెన్ చేసి చూడాలన్నారు. ప్రతి డిపార్ట్మెంట్ కు సంబంధించి జిల్లా డివిజన్ మండల స్థాయిలో గ్రీవెన్స్ నోడల్ అధికారులను నియమించే దిశగా మంగళవారం లోపు ఉత్తర్వులు జారీ చేసి జిల్లా యంత్రాంగానికి వివరాలు సమర్పించాలన్నారు. గ్రీవెన్స్లు పరిష్కరించే క్రమంలో సంబంధిత సమస్యను రూల్స్ ప్రకారం పరిష్కరించగలమా లేదా అన్న విషయాన్ని కచ్చితంగా రాతపూర్వకంగా తెలపాలన్నారు. ఏ రోజు వచ్చిన అర్జీలను ఆ రోజే ఓపెన్ చేసి సంబంధిత అర్జీదారునికి ఫోన్ చేసి గ్రీవెన్స్లు పరిష్కరించే దిశగా భరోసా కల్పించాలన్నారు. కొంతమంది అధికారులు అర్జీలను పరిష్కరించేటప్పుడు తప్పుగా టాగింగ్, డిస్పోజల్, ఎండోర్స్మెంట్ చేస్తున్నారని.. తప్పిదాలను సరిదిద్దుకోకపోతే సంబంధిత జిల్లా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజు పి జి ఆర్ ఎస్ అర్జీలపై అధికారులు 20 నిమిషాలు సమయం వెచ్చించాలన్నారు. అర్జీదారుని సమస్య ఏమిటి.. ఆయా అర్జీని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారి ఎలా డిస్పోస్ చేస్తున్నారో అన్న విషయాలను జిల్లా అధికారులు మానిటర్ చేయాలన్నారు. అత్యధికంగా పురపాలక, పంచాయత్, సర్వే, సెర్ప్ ,రెవెన్యూ, పోలీస్, పౌరసరఫరాలు, ఆరోగ్య శాఖలకి సంబంధించి అర్జీలు అందుతున్నాయని .. సంబంధిత శాఖల అధికారులు అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఆడిట్ టీములు అర్జీదారులకు ఫోన్ చేసి అర్జీల పరిష్కారం పై సంతృప్తి చెందారా లేదన్న విషయాన్ని అడిగి తెలుసుకుంటున్నారన్నారు. ప్రజా ప్రతినిధులకు కూడా ప్రజల గ్రీవెన్స్ ను రిజిస్టర్ చేయడానికి లాగిన్స్ ఇవ్వడం జరిగిందని, వారు కూడా క్షేత్రస్థాయిలో ప్రజలు వారి దృష్టికి తెచ్చిన సమస్యలను ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ చేస్తున్నారని ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు ప్రతిరోజు కనీసం 20 నిమిషాలు అర్జీల పరిష్కారం పై దృష్టి సారించాలన్నారు. అర్జీలను నిర్ణీత వ్యవధిలోనే నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.కె సలీం బాషా, డిపిఓ శాంతలక్ష్మి,పంచాయతీ రాజ్,ఆరడబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి ఈఈ లు , రామకృష్ణారెడ్డి,కృష్ణారెడ్డి, బి రాము, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ కార్తీక్, సి పి ఓ వెంకటేశ్వర్లు, జిఎం ఇండస్ట్రీస్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ మహాకుంభాభిషేకం !

సతీమణి ద్వయం ఈ ఉత్సవ కర్తలుగా ఆదివారం ఉదయం 5 గంటలకు పునఃపూజా కార్యక్రమాలు, చతుర్వేద స్వస్తి, గోపూజ, యాగ శాలలో ప్రత్యేక పూజలు, జపాలతో ఈ మహాకుంభాభిషేక మహెూత్సవాన్ని ప్రారంభించారు. స్వామి, అమ్మవార్లను అభిషేకించేందుకు ముందుగా గంగా, యమున, సరస్వతి, తుంగభద్ర, గోదావరి, కృష్ణ, నర్మద సప్త నదుల నుంచి సేకరించిన పరమ పవిత్రమైన, శుద్ధ జలాల కలశాలకు బ్రహ్మశ్రీ ఆగమ ప్రతిష్టాచార్య, గాయత్రిదేవి ఉపాసకులు ఘంటసాల సోమేశ్వరశర్మ, ఆలయ పూజారి ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ ద్వయం ప్రత్యేక పూజలు చేసారు. సప్త నదీ జలాలను 651 కలశాల్లో నింపి, వాటిని అభిషేక ద్రవ్యములతో నింపి, గ్రామానికి చెందిన 651 మంది సువాసినీలు, పుణ్యస్త్రీలు, ముత్తైదువలు కలశాలను శిరస్సుపై ధరించి గానా బాజాభజంత్రీలు, బాణా సంచా కాల్పులు, కోలాహలం నడుమ స్వామి దంపతుల ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించిన పల్లకిలో ఆసీనులను చేసి శ్రీవిశాలాక్షీ సమేత విశ్వేశ్వర స్వామి పల్లకీ సేవ ఊరేగింపు గ్రామోత్సవ మహెూత్సవాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మంచాల సత్యనారాయణ నేతృత్వంలో భక్తుల శివ నామస్మరణ మధ్య కత్తిపూడి గ్రామం అంతటా వైభోగంగా నిర్వహించారు. కనుల పండుగగా జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గ్రామోత్సవం అనంతరం 21 మంది వేద పండితులు మంత్రోచ్ఛారణలతో 651 కలశాల్లోని సప్త నదుల జలాలతో ఆలయ శిఖరానికి, గర్భాలయంలోని స్వామి, అమ్మ వారి మూల విరాట్టులకు ఏక కాలంలో మహా కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మ వార్లను వివిధ రకాల సుగంధ పుష్పాలు, పుష్ప మాలలతో కన్నుల పండుగగా అలంకరించి భక్తులకు సర్వదర్శనం భాగ్యం కలిగించారు. వేద పండితుల వేద ఘోష నడుమ ఈ మహా కుంభాభిషేక మహెూత్సవం అత్యంత భక్త జనరంజకంగా జరిగింది. భక్త మహాశయులు అందరూ ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని శ్రీవిశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి కృపకు పాత్రులు అయ్యారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి మహా గణపతి పూజ, ఆలయ శుద్ధి కొరకు పుణ్యాహ వాచనము రక్షా బంధన పూజ, ధారణ , దీక్షా వస్త్రధారణ, పంచగవ్య ప్రాశన, ఋత్విక్ వరుణ, నవగ్రహ మండప ఆరాధన, మహా కుంభాభిషేకం, అఖండ 651 కలశాల స్థామపన, మహారుద్ర పారాయణం, మహా మృత్యుంజయ జపం, ప్రనవగ్రహ జపం, మహా కుంభాభిషేక అదిష్టాన దేవతల ఆవాహనం, మహారుద్ర హెూమ నీరాజన మంత్ర పుష్పములు, చతుర్వేద స్వస్తి, దర్బారు సేవ జరిగాయి. అనంతరం బ్రహ్మశ్రీ ఘంటసాల సోమేశ్వర శర్మను దుశ్శాలువతో కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసి పోయింది. పూజా కార్యక్రమంలో వేద పండితులు చెరుకూరి వీరబాబు సోదరులు, ఆగమ పండితులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పలువురు దాతల సహాయంతో ఉదయం 10 గంటల నుంచే స్వామి సన్నిధిలో సర్వజన భక్తులకూ అఖండ మహా అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొల్లు వెంకటసత్య నారాయణ, ఉపసర్పంచ్ గౌతు సుబ్రహ్మణ్యం (నాగు), ది కత్తిపూడి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, శ్రీ దుర్గాదేవి ఆలయ వ్యవస్థాపకులు గౌతు అర్జుబాబు, ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ధర్మకర్త కేళంగి హరినాథ్, ఆలయ అభివృద్ధికి కమిటీ చైర్మన్ గాబు గంగాధర్, కోశాధికారి మాదేపల్లి మహేష్, శంఖవరం మండలం వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు గౌతు వాసు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యాపార సంఘం విభాగం నేత అడపా సోమేష్, ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు, వజ్రకూటం మాజీ సర్పంచ్ కీర్తి వెంకట సుభాష్, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి కరణం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి టూరిజం హబ్‌గా మార్చుతున్నాం

**ఇక పుష్కర ఘాట్.. హ్యావలాక్ వంతెనకు పర్యాటక శోభ ▸ గోదావరి లంకల్లో రిసార్టుల సందడి**
**త్వరలో ఢిల్లీ, తిరుపతి, షిర్డీ విమాన సర్వీసులు ▸ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో రాజమండ్రి అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడేదిలేదని స్పష్టం చేశారు. పుష్కర ఘాట్ వద్ద సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దక్షిణగంగగా పేరుగాంచిన గోదావరికి జీవనదిగా ప్రత్యేకత ఉందన్నారు. దీనిని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే అఖండ గోదావరి ప్రాజెక్టు కోసం కేంద్రం రూ.99.44 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఎన్నికల ముందు తాను హామీ ఇచ్చినట్లుగా రాజమండ్రిని టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ సహకారంతో ఇప్పటికే టెంపుల్ టూరిజం ప్రత్యేక సర్వీసులు ప్రారంభించామని వివరించారు. గోదావరి నదిపై మూడు కి.మి. పొడవున ఉన్న హేవలాక్ వంతెన (పాత వంతెన)కు పర్యాటక శోభ చేకూర్చేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వంతెనపై పర్యాటకుల సందడి మొదలవుతుందని, దానిపై నుంచి గోదావరి లంకల్లోకి దిగి రెస్టారెంట్లకు సందర్శకులు వెళ్ళేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. పుష్కరాల నాటికి గోదావరి స్నానాల రేవుల విస్తరణ, అభివృద్ధి జరుగుతుందని, దీని కోసం సీఎం, డిప్యూటీ సీఎం, ఎంపీ పురంధేశ్వరి, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, సహకరిస్తున్నారని చెప్పారు. పురంధేశ్వరి కేంద్రమంత్రి షెరావత్ తో మాట్లాడారని కృతజ్ఞతలు తెలిపారు. రాజమండ్రి విమానాశ్రయం నుంచి ముంబై ఎయిర్ బస్ ప్రారంభమైందన్నారు. వ్యాపారుల ఇరవై సంవత్సరాల కల నెరవేరిందన్నారు. త్వరలో ఢిల్లీ, షిర్డీ, తిరుపతి సర్వీసులు ప్రారంభం కానున్నాయని వివరించారు. ఎయిర్ పోర్టు విస్తరణ పనులు జరుగుతున్నాయని ఈ విమాన సర్వీసులు మొదలైతే రాజమండ్రి లోని హెూటళ్ళు,రెస్టారెంట్లు సందర్శకులతో కళకళలాడ తాయని దానివల్ల ఈ ప్రాంతంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. విమానాలే కదా మొదలయ్యాయని తేలికగా తీసుకుంటూ కామెంట్స్ చేసేవారు ఇది గమనించాలని సూచించారు. పుష్కరాల నాటికి డ్రైనేజీ నీరు గోదావరిలో కలవకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు



జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, మార్కండేయ స్వామి ఆలయం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, కోశాధికారి శెట్టి జగదీష్, ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి, టిఎన్టియూసి నగర అధ్యక్షులు నల్లం శ్రీను, నిమ్మలపూడి గోవింద్, మటూరి సిద్ధు, రాజమండ్రి పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు చాపల చిన్న రాజు, తెలుగు యువత నాయకులు మునిని బాబూరావు, చింతపల్లి నాని, పెంటపాటి సుభాష్, పులవర్తి వెంకటేష్, తెలుగు యువత నగర కార్యనిర్వాహక కార్యదర్శి కందికొండ అనంత్, గుబ్బల కుమార్, నల్లం ఆనంద్, ముత్యం సత్తిబాబు, లీలా, వెంకన్న, జయరామ్, జనసేన పార్టీ నాయకులు గుత్తుల సత్యనారాయణ, నల్లంశెట్టి వీరబాబు, విన్న వాసు, విక్టరీ వాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధించిన బత్తుల మహా అన్నవితరణ

**బత్తుల ఆధ్వర్యంలో సేవా కమిటీ సత్కారం**



**కోరుకొండ, విశ్వంవాయస్ న్యూస్ :** కోరుకొండ స్వయంభు శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో కార్తీక మాసాన్ని పరిష్కరించుకొని సుమారు 30 రోజులపాటు నరసన్న దర్శనార్థం విచ్చేసి భక్తులకు నిత్య అన్నదానం చేయాలని తలపెట్టిన బత్తుల మహత్కార్యం సిద్ధించిందని నరసన్న భక్తులు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కార్తీకమాసం ముగింపు సందర్భంగా రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి నరసన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నధానవితరణలో పాల్గొని కొంతసేపు భక్తులకు వడ్డన చేశారు. అనంతరం బత్తుల, బొడ్డు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన నరసన్న సన్నిధిలో ఏ కార్యం చేసిన సిద్ధిస్తుందని, గత పాలకులు నరసన్నను రాజకీయంగా పబ్లిసిటీ చేసుకొని, శ్రీరంగనాథ స్వామిని ఆరుబయట వదిలేశారన్నారు. ఆర్భాటం తప్ప అభివృద్ధి శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బొడ్డు వెంకటరమణ చౌదరి, తాను పక్క ప్రణాళికలతో నరసన్న, శ్రీరంగనాథస్వామి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం నెల రోజులపాటు



నిత్యాన్నదానానికి సహకరించిన దాతలకు, ప్రతిరోజు ఎంతో శ్రమించి వండి, వడ్డనచేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, బత్తుల ఘనంగా సత్కరిస్తూ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజు బట్టర్, అన్నవరం దేవస్థానం అధికారులు రమణ, ఎన్డీఏ నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కాపు కార్తీక వన సమారాధన

**ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా ▸ కాపులంతా ఐకమత్యంతో మెలగాలి**
**ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ▸ ఆహుతులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**అశేషంగా తరలివచ్చిన కాపు సోదర సోదరీమణులు**

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** మండపేట పట్టణంలో నిర్వహించిన కాపు కార్తీక వన సమారాధన మహెూత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఏడిద రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయ ప్రాంగణం జొన్నల వెంకటేశ్వరరావు గోదాముల వద్ద పట్టణ కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధనకు పట్టణం నలుమూలల నుంచే కాకుండా, నియోజకవర్గంలోని 43 గ్రామాల నుంచి కాపు సామాజిక వర్గీయులు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిథిగా పాల్గొనగా, అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాపు ప్రముఖులు నల్లా విష్ణు, ఆకుల రామకృష్ణ, మర్రెడ్డి శ్రీనివాస్, రేవు శ్రీను, నల్ల చంద్రరావు కుమారులు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, పట్టణ కాపు కౌన్సిలర్లు అతిథులుగా హాజరయ్యారు. కాపు సంఘం అధ్యక్షుడు జిన్నూరి సత్యసాయి బాబా సారథ్యంలో సంఘ నాయకులు, నిర్వహణ కమిటీ సభ్యులు తరలివచ్చిన కాపు సోదర సోదరీమణులందరికీ సాదరంగా ఆహ్వానించి వనభోజనాలు పెట్టించారు. తొలుత ఉసిరి చెట్టు కింద పూజలు నిర్వహించి శ్రీమహావిష్ణువుకి 20 రకాల వంటకాలతో చేసిన ఆహార పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం వన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును సభా ప్రాంగణం నుంచి కాపు నాయకులు పూలవర్షం కురిపిస్తూ వేదిక మీదకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాపులను ఉద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. కాపులంతా ఐకమత్యంతో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాపులందరూ సంఘటితంగా ఉంటూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ కలిసిమెలిసి జీవించాలన్నారు. ఎవరికే కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్న సంగతి మరువ రాదన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా కాపులకు ఏ సమస్య వచ్చినా ఏ కష్టం వచ్చినా తానున్నానన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. రాజకీయాలనేవి శాశ్వతం



కాదని కాపులు ఐకమత్యంతో ఉంటే ఎవరి మోచేతి నీళ్లు తాగే పని ఉండదన్నారు. అందరూ కలిసికట్టుగా ఉంటూ ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ఉందని బోధించారు. ఇక్కడకు వచ్చిన వారిలో రకరకాల పార్టీలో కొనసాగుతున్న వారు ఉన్నారని వారి వారి అవసరాలను బట్టి ఏ పార్టీలోనైనా ఉండొచ్చు అన్నారు. దాన్నెవరు తప్పు పట్టరని పేర్కొన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్న పర్లేదు గాని కులాన్ని మాత్రం అభిమానించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మండపేట పట్టణంలో ఎవరికి ఏ సహకారం కావాల్సి వచ్చినా ఏ సమస్య వచ్చినా కాపులంతా ఏకతాటి మీదకు వస్తారన్న విషయం అనేక సందర్భాల్లో చోటుచేసు కోవడం జరిగిందన్నారు. నేడు సాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం మరోసారి కాపుల ఐకమత్యాన్ని చాటి చెప్పిందని హర్షం వ్యక్తం చేశారు. హెూరున వర్షం పడుతున్నా లెక్కచేయకుండా వేలాదిమంది కాపులు వన సమారాధనకు విచ్చేయడం తనకు చాలా ఆనందకరంగా ఉందన్నారు. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని రాజకీయ పార్టీల వ్యవహారం ఎలా ఉన్నప్పటికీ వేదిక పైన వేదిక కింద ఉన్న అనేకమంది కాపులు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహకరించడం వల్ల మున్సిపల్ చైర్పర్సన్ గా ప్రతి వాడ దుర్గారాణి పదవిని అలంకరించిందనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. మండపేట చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో పట్టణంలోని 30 వార్డుల్లో 22 వార్డులు వైసీపీకి పట్టం కట్టడానికి కాపు సంఘం ప్రధాన పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రత్యక్షంగా రాజకీయాల్లో లేనివారు కూడా తమ వంతు సహకారం అందించారని వివరించారు. ఇదేవిధంగా ఐకమత్యంగా ఉండాలని సూచించారు. కాపు ఉద్యమ నాయకుడు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ కాపు యువతీ యువకులు అందరూ విద్యను అభ్యసించాలన్నారు. ఏ రంగంలో రాణించాలన్నా ముఖ్యంగా చదువు కోవాల్సిందేనని తెలియ జెప్పారు. ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వపరంగా కాపులు సంక్షేమ పథకాలు పొందడానికి, కాపు రిజర్వేషన్లు అందిపుచ్చుకోవడానికి కాపు ఉద్యమ నాయకులుగా తాము ఎప్పుడూ ముందుండి పోరాటం సాగిస్తామని ఉద్ఘాటించారు. ఎన్నో ఏళ్లుగా కాపుల అభ్యున్నతి కోసం కాపు ఉద్యమం సాగిస్తున్నామని గుర్తు చేశారు. ఇలావుండగా వన సమారాధనలో ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన జంపింగ్ మ్యాట్, బెలూన్ బౌన్సర్, రంగులరాట్నంలు చిన్నారులను ఆనందంపజేసాయి. అదేవిధంగా శిరంగు శ్రీనివాస్ శిరంగు ఈశ్వరరావు ఏర్పాటుచేసిన లక్ష్మీ ఆర్కెస్ట్రా ద్వారా పాడిన పాటలు కాపు యువతను ఉర్రూతలూగించాయి. కోలాట నృత్యాలు, కూచిపూడి భరత నాట్యం వంటి ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విచ్చేసిన అతిధులను, కాపు కౌన్సిలర్లను తోట త్రిమూర్తులు చేతుల మీదుగా వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సంఘ అధ్యక్షుడు సాయిబాబా నేతృత్వంలో కాపు నాయకులు ఎమ్మెల్సీ తోటను దుస్సాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో పట్టణ కాపు అభ్యుదయ సంఘం నాయకులు, కాపు యువత, కాపు సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మద్యం మత్తులో దాడి

**▸ చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**
**▸ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ :** మండపేట ఏడవ వార్డు ఎస్సీపేటలో బాపూజీస్కూల్ పక్కన విగ్రహాల షెల్టర్ వద్ద ఆదివారం రాత్రి మద్యంమత్తులో ఓ వ్యక్తి మరొకరి పై దాడిచేయగా తలకి తీవ్రగాయం అయ్యింది. మండపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండపేట కు చెందిన సుందరపు వీరబాబు(38) కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య , కుమార్తు, కుమార్తె వున్నారు. కుమార్డు గొల్ల పుంత కాలని టీట్కో అపార్ట్ మెంట్ వద్ద ఉంటున్నాడు.కాగా ప్రతి రోజు విగ్రహాల షెల్టర్ వద్ద పడుకుంటాడు. ఈనేపథ్యంలో ఎస్సీ పేట లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని అక్కడ భోజనంచేసి షెల్టర్ వద్ద నిద్రించేందుకు వచ్చాడు. అతను పడుకొనే ప్రదేశం లో మండపేట ఎస్సిపేట కు చెందిన వేమగిరి సురేష్ పడుకొని వున్నాడు. ఇక్కడెందుకు పడుకున్నావు అంటూ అతని నీ అడిగాడు. ఈ క్రమంలో తనకి సిగరెట్ ఇమ్మని సురేష్ అడిగాడు. తరవాత డబ్బులు ఇవ్వాలనీ ఘర్షణ కు దిగినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో సురేష్ అతని పై దాడి చేయగా ఒక్కసారిగా కింద పడ్డాడు. కూర్చొనే బల్ల కు తల పెట్టీ కొట్టినట్లు పోలీసులు చెప్పారు. దీంతో వీరబాబు తలకు తీవ్ర గాయం అయింది. స్థానికులు 108 లో మండపేట ప్రభుత్వ ఆసుపత్రి కి చేర్చారు. చికిత్స పొందుతూ మరణించాడు. దీనిపై ఎస్ ఐ హరికోటిశాస్త్రి మృతుని సోదరుడైన సుందరపు సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సిఐ పీతల దొరరాజు దర్యాప్తు చేస్తున్నారు. రామచంద్రపురం డిఎస్పీ బి రామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్లతో నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తామన్నారు.ముద్దాయిని పట్టుకోడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామనీ త్వరలో పట్టుకుని చట్టానికి అప్పగిస్తాం అన్నారు.

**జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ తరలింపు రీసైక్లింగ్‌కి పాల్పడే**

# వారిపై కఠిన చర్యలు తప్పవు

**కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్**





**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదల ఆహార భద్రత కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం అక్రమ రవాణా, రీసైకిలింగ్ కు పాల్పడే వారిపై పటిష్టమైన నిఘా, నిశితమైన తనిఖీలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ తరలింపు, రిసైక్లింగ్ పాల్పడుతున్న వారిపై ఇప్పటి వరకూ నమోదు అయిన కేసులు, వాటి విచారణ, అక్రమాలపై చేపట్టిన చర్యలపై సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలిసి పౌరసరఫరాలు, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు నిరోధానికి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసామని, అనుమానిత కార్యకలాపాలపై తనిఖీలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గతంలో నిర్వహించిన తనిఖీలలో భాగంగా అక్రమ బియ్యం రవాణా, పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ పాల్పడుతున్న వారిపై నమోదు అయిన కేసుల్లో దోషులు13 పై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు త్వరితగతిన మరింత లోతైన విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు పౌర సరఫరాలూ పోలీస్ శాఖలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో గత జూన్, జూలై నెలల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా నిర్వహించిన తనిఖీల సందర్భంగా నమోదు చేసిన 13 కేసులపై జరిపిన విచారణ, చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఆర్.సుస్మిత, సీపీవో పీ. త్రినాథ్, ఇన్చార్జి డీఎస్వో టీ.లక్ష్మీప్రసన్న దేవీ, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.దేవులా నాయక్, కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా అన్నాభిషేకం, రుద్రహెూమం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మంచినీటి కుళాయి చెరువు గట్టు వద్ద గల శ్రీమహాగణపతిస్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు రామేశ్వరపు మణికంఠశర్మ ఆధ్వర్యంలో సోమవారం కార్తీకమాస రుద్రాభిషేక దీక్ష విరమణ సందర్భంగా శ్రీ ఉమా మహేశ్వరస్వామి వారికి అన్నాభిషేకం, రుద్రహెూమం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ప్రముఖ వాస్తు, జ్యోతిష్య, ఆధ్యాత్మిక వేత్త రేలంగి కుమార్ శంకర్ గౌడ్ పూజా కార్యక్రమాల పర్యవేక్షణ గావించి రుద్ర హెూమం వలన సకల అరిష్టాలు తొలగుతాయని, అమలాపురం పట్టణంలో మొదటి గణపతి అలయమైన ఈ కుళాయి చెరువు గట్టున గల గణపతికి పూజధికాలు నిర్వహిస్తే సత్ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఆర్. ఎస్. ఎస్ నాయకులు బులుసు జగదీష్, పులిమే రాజా తదితరులు పాల్గొన్నారు. చివరగా అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు.



## ద్రాక్షారామ సన్నిధిలో ఐఏఎస్ అధికారి

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యదర్శి ఐఏఎస్ అధికారి ప్రద్యుమ్న సోమవారం ద్రాక్షరామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామివారిని కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, రామచంద్రపురం ఆర్డీఓ డి. అఖిల సాదర స్వాగతం పలికారు. ప్రద్యుమ్న ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను ఆయనకు వివరించారు.





మంగళవారం 3/డిసెంబర్/2024
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

### రహదారిపై రచ్చకెక్కిన
## వడ్డి గూడెం నివాసులు..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వడ్డి గూడెం ,తమ ఇంటికి వెళ్లే ప్రాంతాన్ని రహదారి మార్గాన్ని కొందరు కొనుగోలు చేశారని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్. పోలీస్ సూపర్డెంట్ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. అమలాపురం పట్నం 17 వార్డ్ వడ్డి గూడెం ప్రాంతంలో 450/3. మరియు447/1 సర్వే నెంబర్లలో 1997 దాదాపు 20 కుటుంబాలు వీధిలో నివసిస్తున్నామని.. తాము అందరూ ఇంటికి వెళ్లే స్థలాన్ని పెనమత్స సత్యనారాయణ రాజు కొనుగోలు చేశానంటూ. రోడ్డు చివరి మార్గంలో షెడ్డు నిర్మించు కున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.. ఈ విషయంపై చాలా సార్లు అమలాపురం మున్సిపల్ కమిషనర్ కు తెలియజేసినప్పటికీ ఏ విధమైన చర్యలు తీసుకోలేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే జిల్లా ఎస్పీ కార్యాలయంలో తమ కుటుంబాలకు రక్షణ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అంద జేసిన వారిలో బుద్ధవరపు రజిని. బోనగిరి శ్రీరామచంద్ర మూర్తి. సుగ్గు సత్య గోపాలకృష్ణ. పి సుబ్బారెడ్డి. ఆకి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### జనకళ్యాణ్ సంస్థ సిబ్బంది
# శాంతి, రమణికి ఉత్తమ సేవా అవార్డులు ప్రదానం



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, డిసెంబర్ 1: హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని, హెచ్ఐవి ఉన్న వారితో కలిసి తినడం, మాట్లాడడం, వారి దుస్తులు ధరించడం కారణంగా హెచ్ఐవి వైరస్ వ్యాప్తి చెందదని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ శివ శంకర ప్రసాద్ తెలిపారు. ఆదివారం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సరైన మార్గాన్ని ఎంచుకోండి : నా ఆరోగ్యం, నా హక్కు అనే థీమ్ తో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పిడి డిఆర్డిఏ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 40 సంవత్సరాలలో వైద్య రంగంలో వచ్చిన అడ్వాన్స్మెంట్స్ కారణంగా ఎయిడ్స్ వ్యాధి సాధారణ వ్యాధిగా మారిపోయిందన్నారు. గతంల దానితో వ్యాధి గ్రస్తుల్లో ఆత్మ నూన్యతా భావం ఉండేది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లాలో డిస్టిక్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీని స్థాపించి అవగాహన కల్పించడం ద్వారా హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల మీద వివక్ష తగ్గిందన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు స్వయంగా వచ్చి వైద్యం పొందాలని ఆయన సూచించారు. హెచ్ఐవితో నివసిస్తున్న వ్యక్తులు ఒక సమూహంగా ఏర్పాటై ఆ వ్యాధిపై అవగాహన కల్పించడం మంచి పరిణామం అన్నారు. ఇప్పటికీ దేశంలో ఆంధ్రప్రదేశ్లో ఎక్కువ హెచ్ఐవి కేసులు ఉన్నాయని, రాష్ట్రంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో హెచ్ఐవి కేసులు అధికంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు స్వయం ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందని.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద తరచుగా చికిత్స తీసుకునే హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా పింఛన్ అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గా రావు దొర మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం మొదటి సారిగా 1987వ సంవత్సరంలో ప్రారంభించారని అప్పటినుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న హెచ్ఐవి ఎయిడ్స్ ఉన్నవారిపట్ల సానుభూతి, అవగాహన కల్పించడం కోసం, ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి ఎయిడ్స్ ను ఎదుర్కోవడానికి అందరిని దగ్గర చేయడానికి ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ కు చికిత్స లేదు మరణమే అన్న స్థాయి నుంచి ఇది కూడా సాధారణ వ్యాధినే పౌష్టికాహారం తీసుకోవాలని క్రమం తప్ప కుండా యాంటీ రేట్రో వైరల్ తెరపి మందులు వాడాలని పేర్క భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. హెచ్ఐవి సోకినవారు కొన్ని నెలల్లోనే చనిపోతారని అపోహ చాలా మందిలో ఉందని సరైన చికిత్స తీసుకుంటూ జాగ్రత్తలు పాటిస్తూ మందులు వాడుతూ ఉంటే హెచ్ఐవి ఉన్నవారు కొన్ని సంవత్సరాల పాటు జీవించవచ్చన్నారు. జలుబు ,దగ్గు, షేక్ హ్యాండ్ ద్వారా హెచ్ఐవి వ్యాపించదని.. అసురక్షిత లైంగిక సంభోగం, హెచ్ఐవి సోకిన వ్యక్తి యొక్క రక్తం మరొకరికి ఇవ్వడం ద్వారా మాత్రమే వ్యాపిస్తుందన్నారు. యాంటీ రిట్రో వైరల్ చికిత్సలు, ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే తల్లి నుండి బిడ్డలకు హెచ్ఐవి వైరస్



సోకే అవకాశం చాలా తక్కువగానే ఉంటుందన్నారు. దుస్తుల ద్వారా హెచ్ఐవి వ్యాపించదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 2024వ సంవత్సరంలో 28,260 మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించగా 178 మందికి పాజిటివ్గా వచ్చిందని .. గర్భిణీ స్త్రీల లో 6 మందికి హెచ్ఐవి పాజిటివ్గా తేలింది అన్నారు. జిల్లాలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి కలిగి 6713 మంది ఏఆర్టి మందులు ఉపయోగిస్తున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లా లో 1677 మంది హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ప్రతినెల పింఛన్ పొందుతున్నారని ఆయన తెలిపారు. ఈసందర్భంగా స్థానిక జనకళ్యాణ్ వెల్ఫేర్ సంస్థ 150 మంది హెచ్ఐవీ బాధిత చిన్నారులు మరియు మహిళలకు అల్పహార పదార్థాలు, పానీయాలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు కౌన్సిలింగ్ ఇస్తూ చికిత్సలు అందిస్తున్న డాక్టర్లు, విశేష సేవలు అందించిన సిబ్బంది తదితరులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ భరత లక్ష్మి, అమలాపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్రావు, కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డి ఐ పి ఆర్ ఓ కే లక్ష్మీనారాయణ, డాక్టర్ సుమలత, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, జనకళ్యాణ్ సిబ్బంది, వై ఆర్ జి కేర్ సిబ్బంది, విహాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మిడివరం జీసస్ క్రైస్ట్ పాస్టర్స్
## ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్మస్




**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** డిసెంబర్ 2వ తేది వరల్డ్ పీస్ ఇవాంజిలికల్ చర్చి గొల్లలవీధి నందు ముమ్మిడివరం జీసస్ క్రైస్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్మస్ రెవ. డా. బిషప్. వజ్రపు జోసెఫ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ క్రిస్మస్ మీటింగ్కు రెవ. డా. భరత్కుమార్ జంగారెడ్డిగూడెం వాక్య సందేశం అందించారు. మరియు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌరవ శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు విచ్చేసి పాస్టర్స్ ఫెలోషిప్ కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. వారితో పాటు గోలకోటి దొరబాబు, నడింపల్లి శ్రీనివాసరాజు, కూరసాల శివ, గొల్లపల్లి గోపి, చిక్కాల అంజి బాబు, సత్తిబాబు, విల్ల వీరస్వామి నాయుడు, బూరుగు కళ్యాణ్ ,మరియు టి. డి. పి కార్యవర్గం అంతా విచ్చేసి శుభాలు తెలియ పరిచారు. ఈ క్రిస్మస్ మీటింగ్ కు జె. సి పి. ఎఫ్. కమిటీ అధ్యక్షులు రెవ. డా. బిషప్. వజ్రపు జోసెఫ్ , గౌరవ అధ్యక్షులు రెవ. బిషప్. బండి డి. ఎస్. రాజు, రెవ. బిషప్. గుంట్రు జయరాజు , ఉపాధ్యక్షులు రెవ. పండు క్రిష్టా ఫర్ మోసెస్ ,



కార్యదర్శి రెవ. కొంకి ఇస్సాకు, సహాయ కార్యదర్శి రెవ. మల్లవరపు దావీదు రాజు, కోశాధికారి రెవ. ఉండ్రాజావరపు ప్రసాద్, సహాయ కోశాధికారి రెవ. సాపే స్టీఫెన్ పాల్, మరియు కమిటీ అడ్వైజర్స్ రెవ. కుంచే దానియేలు రాజు, రెవ. సరేళ్ళ ప్రశాంత్ కుమార్, రెవ. నక్కా క్రిష్టా ఫర్ ,రెవ. మల్లాడి సంతోష్, మరియు ఫెలోషిప్ దైవజనులు అందరూ పాల్గొన్నారు.

### లక్ష్మణేశ్వర ఆలయంలో
## ఘనంగా లక్ష పత్రి పూజ

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం మొగళ్ళ మూరు,తుమ్మల పల్లి గ్రామ పంచాయతీల మధ్యలో గల లక్ష్మణేశ్వరం గ్రామంలో వెంచేసి యున్న లక్ష్మణే శ్వర ఆలయంలో లక్షపత్రి పూజ,కేశవ స్వామికి లక్ష తులసి పూజ, ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. కార్తీకమాసంలో భాగంగా లక్ష్మనేశ్వర డు ప్రతిష్ట చేసిన ఆలయంలో పలు గ్రామాలనుండి అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ



హించారు. అనంతరం ఉదయం నుండి సా యంత్రం వరకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

### జర్నలిస్టుల పిల్లలకు
## స్కూల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలి

- ఇళ్ల స్థలాలు కల్పించాలని వినతి పత్రం
- సానుకూలంగా స్పందించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ను మర్యాదపూర్వకంగా కలిసిన రామచంద్రపురం నియోజకవర్గం ఎలక్ట్రానిక్ యూనియన్ మీడియా మిత్రులు. ఈ సందర్భంగా పలు అంశాలు మంత్రి దృష్టికి తీసుకొనిరావడం జరిగింది. అందులో భాగంగా ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో చదివే జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలానే జర్నలిస్ట్ అందరికి ఇళ్ల స్థలాలు అందించే విధంగా చర్యలు తీసుకువాలని మంత్రి సుభాష్ కు వినతిపత్రం అందజేశారు. అదేవిదంగా విలేకరులకు సంబందించిన పలు సమస్యలను మంత్రి సుభాష్ దృష్టి కి తీసుకెళ్లారు. విలేకరుల సమస్యలపై మంత్రి సుభాష్ సానుకూలంగా స్పందించడం జరిగిందని మీడియా మిత్రులు తెలియజేసారు. మంత్రి సుభాష్ స్పందిస్తూ ఇళ్ల స్థలాలు త్వరలోనే మంజూరు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటున్నట్లు మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.కనక రత్నం, కార్యదర్శి జి.పృధ్విరాజ్, వైస్ ప్రెసిడెంట్ కే. రమేష్,అధ్యక్షులు కె.భీమశంకర్, సభ్యులు కె.శివ, జి.రాంబాబు,రమణ, సత్తిబాబు,భాష, శ్రీనివాస్,భద్రరావ, అంజి తదితరులు పాల్గున్నారు.

## డిసెంబర్ 8న సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన

- అంబేద్కర్ ఆశయాలు ప్రజలలో చైతన్యం వచ్చే విధంగా - హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శన - కరపత్రం ఆవిష్కరించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 8 న ప్రదర్శించే 'సంఘం శరణం గచ్ఛామి'అనే సాంఘిక నాటకం కోసం రూపొందించిన కరపత్రం, గోడపత్రికను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈ సాంఘిక నాటకం రామచంద్ర పురం జూనియర్ కళాశాల ప్రాంగణంలో డిసెంబర్ 8 వ తేదీన సాయంకాలం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శింపబడు తుందన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన కృషి,ఆశయాలు, పోరాటాలు ప్రజలకు తెలిసేలా 'సంఘం శరణం గచ్ఛామి'అనే నాటకం ద్వారా కళాకారులు ప్రదర్శిస్తారన్నారు. మానవతావాది




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ నాటకాన్ని అన్ని వర్గాల ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరూ హాజరై వీక్షించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుభాష్ కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, దళిత ఐక్య వేదిక నాయకులు, న్యాయవాదులు గాలింటి చిట్టిబాబు, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం నాయకులు తిరిగి పదవులు పొందేందుకు
## అధికార పార్టీ వైపు ఎదురుచూపులు

**ముగిసిన పదవీకాలం**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వంలో పదవులు పొందిన ముస్లిం నాయకులు తిరిగి పదవులు పొందేందుకు అధికార పార్టీ వైపు ఎదురుచూపులు చూస్తున్నారు. అధికార పార్టీలో తెలిసిన నాయకులతో మంతనాలు సాగిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కార్యక్రమాలకు వైసీపీ ప్రభుత్వం నుండి ఎన్ని బెదిరింపులు వచ్చినా ఎదిరించి కార్యక్రమాల్లో పాల్గొనేవారు గత అధికార వైసీపీ పార్టీ వారు ఎన్ని భయభ్రాంతుల కు గురిచేసిన తెలుగుదేశం పార్టీనీ అధికారంలోకి తేచ్చేందుకు అహర్నిశలు కృషి చేసిన ముస్లిం నాయకులు టిడిపిలో ఉన్నారు. ఈ విషయంపై అధిష్టానం ఆచి చూసి నిర్ణయం తీసుకోవాలని పార్టీకి వెన్నంటి ఉండిన ముస్లిం నాయకులు కోరుతున్నారు.

# ఘనంగా కార్తిక వన సమారాధన



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణ కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాదిరిగానే కార్తిక వన సమారాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత అరిగెల వీర రాఘవులు కృష్ణవేణి దంపతుల కాపు కళ్యాణ మండపం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఉసిరి చెట్టు వద్ద అరిగెల నాగేశ్వరరావు దంపతులు పూజలు నిర్వహించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు నారపరెడ్డి బలరాం ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి వనసమారాధన విజయవంతంగా పూర్తి చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి పార్టీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జనసేన పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ మరియు పట్టణ ప్రధమ మహిళ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, పట్టణానికి చెందిన పలువురు కౌన్సిలర్లు, రాజకీయ ప్రముఖులు, అధికార ప్రముఖులు పాల్గొన్నారు. నాట్య ఆచారిని సిరిగినీడి మాధవి దేవి బృందం నాట్యాచార్యులు చెవ్వూరు తులసీరామ్ బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా కాపు సంఘాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నో మారిన మన అభివృద్ధి మన చేతుల్లోనే ఉంటుందని యువత చదువుకోవడం ద్వారా ఉన్నత స్థానాలు సంపాదించుకోవచ్చని అన్నారు. అసూయ తత్వం లేకుండా జాతి అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంఘీయుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. రామచంద్రపురం పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో అధికార అనాధికార ప్రముఖులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఉత్తమ బ్లడ్ బ్యాంకుగా రెడ్‌క్రాస్‌కు పురస్కారం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో గత రెండు దశాబ్దాలుగా జిల్లా ప్రజలకు సురక్షిత రక్తాన్ని అందిస్తూ సేవలను అందిస్తున్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు కు ఉత్తమ బ్లడ్ బ్యాంకు పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి రెడ్ క్రాస్ చైర్మన్ వై .డి. రామా రావు కు అందచేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు రెడ్ క్రాస్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. కలెక్టర్ ఓఎన్జిసి సంస్థ రెడ్ క్రాస్ ద్వారా అందచేసిన పౌష్టికాహార కిట్లను ఎయిడ్స్ బాధితులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఎంహెచ్ఓ నరసింహ నాయక్, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డా.ఆర్.రమేష్, సిపిఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**


**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 47 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియజేశారు ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎంజేవి భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## టెలిఫోన్ టవర్‌ను దగ్ధం చేసిన మావోయిస్టులు





**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో సెల్ టవర్‌ను దగ్ధం చేశారు. బీజాపూర్ జిల్లాలోని టోయ్నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోర్మెడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన జియో మొబైల్ టవర్‌కు మావోయిస్టులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో జియో టవర్‌లో అమర్చిన పరికరాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఘటనా స్థలంలో వెస్ట్ బస్తర్ డివిజన్ మావోయిస్టు కమిటీ జారీ చేసిన కరపత్రం విడిచిపెట్టారు. దీనికి సంబంధించి జియో బృందం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ధరకాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. టోయ్‌నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోర్‌మెడ్‌లో కమ్యూనికేషన్ సౌకర్యాలను అందించడానికి యూఎస్ ఓఎస్ పథకం కింద మోర్మెడ్ గ్రామ పంచాయతీలో జియో మొబైల్ టవర్‌ను ఈ మధ్యకాలం లో నే ఏర్పాటు చేశారు. ప్రజాసంక్షేమ పనులను వ్యతిరేకిస్తున్న మావోయిస్టులు భయాందోళనకు గురై ఈ తరహా ఘటనలకు పాల్పడుతున్నారు. ఈ ఘటనను ఏ.ఎస్.పి చంద్రకాంత్ గవంద్రా ధ్రువీకరించారు.

## తూరంగిలో నకిలీ పట్టాలు గందరగోళం

**- ఇష్టారీతిగా ప్రభుత్వ భూములు కబ్జాలు... - నకిలీ పట్టాల నియంత్రణకు చర్యలు చేపట్టండి... - మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము...**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలో మేజర్ పంచాయితీనీ నకిలీ పట్టాల సైరవిహారం కుదిపేస్తుంది. ఎక్కడ చూసినా పట్టాల ద్వారా సంపాదించిన ప్రభుత్వ భూములు నేడు అక్రమార్కుల స్వాదీనంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఫలితంగా నిజమైన అర్హత కలిగిన వ్యక్తికి సెంటూ భూమినీ కేటాయించడానికి అవకాశం లేకుండా పోయింది. గత వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా స్థానిక ఎమ్మెల్యే అండతో ఆ పార్టీకి చెందిన వ్యక్తులు నకిలీ పట్టాలను సృష్టించి ఇష్టా రీతిన ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వైనం వెలుగు చూస్తుంది. ఇదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పితాని వెంకటరాము నకిలీ పట్టాల గుట్టు రట్టు చేయాలని సమాచార హక్కు చట్టం ద్వారా రూరల్ ఏమ్మార్వో కార్యాలయంలో గత తహసీల్దార్‌గా మురార్జీ పని చేసిన సమయంలో తూరంగి గ్రామానికి జాగనన్న ఇళ్ల పట్టాలు మినహాయించి పొజిషన్, డి పట్టాలు ఎన్ని మాంజూరు చేసేరో తెలపాలని సహాచట్టం అర్జీ దాఖలు చేయడం తో అసలు విషయం వెలుగుజూసింది. తహసీల్దార్ కార్యాలయం నుండి గత తహసీల్దార్ మురార్జీ పని చేసిన కాలంలో జగనన్న ఇళ్ల పట్టాలు తప్ప మరే ఇతర పొజిషన్ గానీ, డీ పట్టాలు ఎవ్వరికి మంజూరు చేయడం జరగలేదని సమాధానం రావడం జరిగిందనీ మాజీ ఎం పి టి సి పితాని వెంకట రాము తెలిపారు. ఈ నకిలీ పట్టాలతో ఇళ్ల ప్లాన్లింగ్, కొత్త విద్యుత్ సర్వీస్లకు, ఇంటి పన్నులకు ఉపయోగించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని పితాని రాము తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము మాట్లాడుతూ తూరంగి గ్రామంలో నకిలీ పట్టాల వ్యవహారం స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దీనిపై ఆయన స్పందించి ప్రస్తుత ఏమ్మార్వో ఎన్ఓసి లేకుండా ఎటువంటి అనుమతులు మంజూరు చేయొద్దు అని అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. అలాగే గత ప్రభుత్వ అధికారం, స్థానిక మాజీ ఎమ్మెల్యే అండతో నకిలీ పట్టాలు సృష్టించి ప్రభుత్వాన్ని, అధికారులను మోసం చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేసేసినట్లు తెలిపారు. అలాగే గ్రామం లో ఉన్న ప్రభుత్వ అస్తులను కాపాడాలనీ మరో మాజీ ఎంపిటిసి వాసంశెట్టి త్రిమూర్తులు మరో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ తూరంగి గ్రామ పంచాయతి ఎదురుగా సుమారు 152 గజాల ప్రభుత్వ భూమిని గతంలో పంచాయతి స్టోర్ రూమ్ గా ఉపయోగం నిమిత్తం గ్రామ సభ తీర్మానం చేసినా దానిని నకిలీ పట్టా చూపించి పక్కా భవంతి నిర్మాణం చేయడం జరిగిందనీ తెలిపారు. తూరంగి శివారు అలాగే బుల్లబ్బాయి నగర్లో పి. డబ్లయూ కాలువ ఆక్రమణకు గురైందని అన్నారు. తాజాగా బుల్లబ్బాయి నగర్ కు ఎదురుగా అనాదికారక నాన్ లే అవుట్ వేసి దానిలో పక్కాగా రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు వ్యవహారం అధికారుల దృష్టి కి తీసుకువెళ్లడంతో డివిజనల్ పంచాయతి అధికారి పరిశీలన చేసి తక్షణమే రోడ్డు కూల్చి వేతకు ఆదేశించడంతో పంచాయతి నిధులు వెచ్చించి ఆ రోడ్డు నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు. తాజాగా నాన్ లే అవుట్ లో నాడు పంచాయితీ నిధులు ఖర్చుతో తొలగించిన రొడ్డు నేడు యద్దేశ్చగా నిర్మాణం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తూరంగి గ్రామంలో ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం, భూముల ఆక్రమణ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వాసంశెట్టి త్రిమూర్తులు కోరారు.

## వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే ను స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీ బీవీ)లో సోమవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్ర్యమంలో భాగంగా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మల్లి శేఖర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. మన దేశం సాంకేతిక రంగంలో దూసుకుపోతుందనీ, యువత సాంకేతిక విద్య పట్ల మక్కువ కలిగి ఉండి, జీవితంలో ఉన్నత స్థానాలను అందిపుచ్చుకోవాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఉద్యోగం కావాలన్నా కంప్యూటర్ విజ్ఞానం తప్పని సరి అంటున్నారు .కనుక బడి వయసునుండే కంప్యూటర్ నేర్చుకోవాలన్నారు. తదుపరి ఈ కార్యక్రమం నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు నూనె రమేష్ విద్యార్థులకు కంప్యూటర్ చరిత్ర , కంప్యూటర్ విద్య ఆవశ్యకతను తెలియజేసి కంప్యూటర్ బేసిక్స్ పై అవగాహన తరగతి నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ దేవరపల్లి రమాదేవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మా విద్యాలయంలో నిర్వహించడం ఎంతో ఉపయోగకరం అన్నారు, కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కంప్యూటర్ సైన్స్ విభాగం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె జి బీవీ విద్యార్థినులు అధ్యాపకులు పాల్గొన్నారు.

### విజయవాడ నుండి కూనవరం వరకు నడుపుతున్న

## ఆర్టీసీ బస్సు సర్వీస్ రేఖపల్లి వరకు పొడిగించాలి

**రెండు మండల ప్రయాణికులు కోరిక**



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు డివిజన్ పరిధిలో గల వర రామచంద్రపురం మండల కేంద్రానికి విజయవాడ వెళ్ళుటకు బస్సు సౌకర్యార్థం లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు భద్రాచలం డిపో వారు రేఖ పల్లి నుండి విజయవాడ గుంటూరు వరకు బస్సు సర్వీసులు నడిపేవారు. ఈ సర్వీసు మూడు మండలాల ప్రయాణికులకు ఎంతో సౌలభ్యకరంగా ఉండేది అయితే రాష్ట్ర విభజన అనంతరం వారు ఈ యొక్క సర్వీస్ రద్దు చేసినారు అప్పటినుండి ఈ యొక్క పది సంవత్సరాల కాలంలో విజయవాడ గుంటూరు వెళ్ళుటకు మూడు మండలాల ప్రయాణికులు వారు అనేక ఇబ్బందులు పడుకుంటూ వెళ్లి వచ్చే పరిస్థితి ఉంది అయితే గత కొద్ది నెలల క్రితం మన ప్రాంత ప్రయాణికులు విజయవాడ వెళ్లి ఆర్టీసీ డిపిటిఓ మరియు విజయవాడ డిఎం వారికి ఈ యొక్క సర్వీస్ గురించి మర్యాదపూర్వకంగా వారిని కలిసి వినతి పత్రం ద్వారా ఈ యొక్క సమస్యను వారికి విన్నవించారు వారు తప్పనిసరిగా మీ యొక్క మూడు మండలాల ప్రజల సౌకర్యార్థం కొరకు బస్సు సర్వీస్ కూనవరం వరకు ప్రథమంగా ప్రారంభిస్తామని వారు హామీ ఇచ్చారు వారు హామీ ఇచ్చిన ప్రకారం బస్ సర్వీస్ కుంట వెళ్లే సర్వీస్ను కూనవరం మీదుగా పొడిగించారు ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ ఉన్నత అధికారి వారందరికీ ప్రత్యేకంగా ఈ యొక్క ప్రాంత ప్రజలందరూ కూడా అభినందనలు తెలియజేసుకుంటున్నారు అయితే ఈ యొక్క కూనవరం వచ్చే సర్వీస్ను పక్కనే ఉన్న నాలుగు కిలోమీటర్ల దూరంలో మండల కేంద్రమైన రేఖ పల్లి వరకు పొడిగిస్తే సుమారు ఈ యొక్క మండలంలో 50 గ్రామాల ప్రజలు ఈ యొక్క బస్సును వినియోగించుకుంటారు ఈ యొక్క బస్సు రేఖ పల్లె నుండి ప్రారంభిస్తే ఎంతో మంది రైతు సోదరులకు విద్యార్థులకు వ్యాపారస్తులకు అన్ని విధమైన ప్రజలకు ఈ యొక్క సర్వీసు ప్రజాదరణ ఉంటుందని దయచేసి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ ఉన్నతాధికారి వారు ఎంతో సౌలభ్యకరంగా ఈ యొక్క విజయవాడ టు రేకపల్లి సర్వీస్ ప్రజలకు ఏర్పాటు చేయవలసిందిగా విఆర్ పురం మండల ప్రజలందరూ కోరుకుంటున్నారు


## సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

**- డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి అదనపు కమిషనర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఎనిమిది మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను ఆధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అదనపు కమిషనర్ సుధాకర్ నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 36 వరకు అర్జీలు అందాయి. వాటిపై అదనపు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎస్ఈ కామేశ్వరరావు, మేనేజర్ శిరీష్, అకౌంటెంట్ సత్యనారాయణ, ఏడీహెచ్ సిరిల్, టీపీఆర్వో శైలజ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పీజీఆర్ఎస్‌కు 308 అర్జీలు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో (పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావుబీ సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ రామలక్ష్మి ఇతర అధికారులతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-308 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు అందిన వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలోని కళాశాల వసతి గృహా విద్యార్థులకు అవసరమైన దుప్పట్లను పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎం, నియోజకవర్గ ఎంఎల్ఎ కొణిదెల పవన్‌కళ్యాణ్ స్పందించారు. తక్షణమే వసతి గృహా విద్యార్థులకు అవసరమైన దుప్పట్లను పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ షాన్‌మోహన్ సహకారంతో కాకినాడ డివిజన్ పరిధిలోని అన్ని కళాశాలల వసతి గృహాలకు మొదటిసారి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని డిబిసి డబ్ల్యూఒ లల్లీ తెలిపారు. ఇందులో భాగంగా పిఠాపురంలోని కళాశాల వసతి గృహం విద్యార్థినీ, విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## పనులు కల్పించడం లేదని ఆందోళన చేసిన కూలీలు



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రం కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామంలోని కొత్తపేట, నీలయ్యతోట, మెరక వీధులకు చెందిన ఉపాధి కూలీలు సోమవారం మూడు వారాల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ ఎందుకు తమకు పనులు కల్పించడం లేదని, వెంటనే తమకు పనులు కల్పించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఆయన స్థానంలో ఇప్పుడు పనులను చేయించుచున్న పేపకాయల పాలెంకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్, 3 వీధులకు చెందిన మేము మేట్ ఇళ్ల నాగమణి ద్వారా డిమాండ్ ఇస్తుంటే పని కల్పించడం లేదని వాపోయారు. వెంటనే పనులు కల్పించాలని ఉపాధి కూలీలు మధ వరపు వెంకటేశ్వరరావు, పేపకా యల చక్రం, దేవు నారయ్య, తుమ్మల పల్లి సూరిబాబు, ఏ వెంకన్న, పి.నరసింహమూర్తి, పీ వెంకటరావు, ఎస్ నాగేశ్వరరావు, ఎం చంద్రరావు, పీపెదకాపు, ఎన్.చంద్రరావు, ఎన్ వెంక టేశ్వరరావు, డీ వెంకటేశ్వరరావు, పెండెం చక్రరావు, ఏ తాతా రావు, ఎస్.చక్రరావు, బేరే రమణ, మామిడిపల్లి సూర్యచంద్రరావు, దవులూరి వెంకటేశ్వరరావు తదితరులు ఏపీవో జీవీ రమణకుమార్ కు వినతి పత్రం అందజేశారు.

## రహదారి గుంతలకు తాత్కాలిక మరమ్మతులు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రమైన శంఖవరంలోని రామ జన్మభూమి, సాయిబాబా గుడి మధ్యలోని రోడ్డు, భవనాల శాఖ పరిధిలోని ప్రధాన రహదారిపై ప్రయాణీకులు, వాహనాలకు ప్రమాద భరితంగా మారిన గుంతలను తాత్కాలిక ప్రాతిపదికన సోమవారం పూడ్చివేసారు. రహదారిపై గుంతలు పడి వాటిలో వర్షం, మురుగు కాల్వ నీరు చేరుకుని గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగు తున్నాయి. సోమవారం ఒక్క రోజే ఐదుగురు వరకూ ప్రమాదానికి గురయ్యారట. ప్రజలకు ఈ ఇబ్బందులను తొలగించేందుకు స్థానికుడు, నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పెద్ద అన్నయ్య పర్వత సత్యనారాయణ కుమారుడు పర్వత వేంకటేశ్వర స్వామి పూనుకున్నారు. మధ్యాహ్నం భోజనం కూడా చేయకుండా తన ప్రొక్లెయిన్ తెప్పించి, అందుబాటులో ఉన్న ఎర్ర మట్టిని గోతుల్లో వేసి పూడ్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమ గోనగూడెంలో జోరుగా టిడిపి సభ్యత్వాల నమోదు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలో పశ్చిమ గోనగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుంది. సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కొయ్యే సామ్యూల్, కుచ్చు చెల్లారావు, తదితరుల ఆధ్వర్యంలో జోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి, తెదేపా సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలు వివరిస్తూ పార్టీ సభ్యత్వాల నమోదు జోరుగా సాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మీద అభిమానం, పార్టీ సభ్యత నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి కుటుంబ సభ్యులు పార్టీ సభ్యులు స్వచ్ఛందంగా తీసుకుంటున్నారు.

## అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డికి ఆహ్వానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, దళిత నాయకులు కాశి నవీన్ కుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా నగర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను కలిసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ కు ఘన నివాళులర్పించాలని కోరారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధి కారులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు విచ్చేసి అంబేద్కర్ సేవలను స్మరించు కోవాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘాలు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ చిరంజీవి,మొమాటి సత్యనారాయణ, చాపల చినరాజు,మోతా నాగలక్ష్మి, అజ్జరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తు చారిత్రాత్మక వ్యక్తి యు సి ఎఫ్







### వన్ అధ్యక్షుడు కే ప్రకాష్ బాబు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో రఘుదేవపురం గ్రామంలో యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ వన్ అధ్యక్షుడు డాక్టర్ ఎవరెండ్ కొడమంచిలి ప్రకాష్ బాబు అధ్యక్షతన మండల ఐక్య క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించబడింది. కేకును కట్ చేసి పలువురు దైవ జనులకు ప్రకాష్ బాబు అందించారు. క్రిస్మస్ స్టార్లు,క్యాండిల్స్ ని వెలిగించి విద్యుత్ కాంతుల మధ్య క్రిస్టియన్ సోదరులు తమ ఆనందాన్ని చాటుకున్నారు. జరిగిన క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. డిసెంబర్ నెలలో మొదటి క్రిస్మస్ వేడుక కావడంతో క్రైస్తవ సోదరులు ఆనందోత్సవాలతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో హాజరై పండుగను జరుపుకున్నారు. ఈ నేప థ్యంలోనే పలువురు దైవజనులు బైబిల్ పఠనం,జీసస్ గీతాలను ఆలపిస్తూ వృద్ధులకు వస్త్రాలను బహుకరణ చేశారు. అనంతరం విందు భోజనాల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ సందేశకులుగా పాల్గొన్న డాక్టర్ విద్యాసాగర్ తెలియజేస్తూ ప్రేమ తత్వమే క్రీస్తు సందేశమని పేర్కొన్నారు. క్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు. ప్రేమకు,శాంతికి ప్రతీక క్రిస్మస్ అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మరొక సందేశకులుగా విచ్చేసిన రెవరెండ్ ఎం నరేంద్ర పాల్ తెలియజేస్తూ శాంతి సమానత్వం కోసం క్రీస్తు చెప్పిన బోధనలను ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు.క్రీస్తు జన్మదినం అందరికీ పవిత్రమని యేసు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించారని ప్రభువైన యేసు మానవాళికి ఆదర్శనీయుడని అన్నారు. జీసస్ సమాజాన్ని సక్రమమైన మార్గంలో నడిపించడానికి జన్మించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందరూ క్షమాగుణం, సేవా భావం, మానవత్వం కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంలోనే యు సి ఎఫ్ వన్ అధ్యక్షుడు కొడమంచిలి ప్రకాష్ బాబు మాట్లా డుతూ ఏసుక్రీస్తు చారిత్రాత్మకమైన వ్యక్తి అని అన్నారు. ఏసు మానవులను రక్షించడానికి భూలోకంలో జన్మించారని తెలియ జేశారు. క్రిస్మస్ దినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులకు, విశ్వాసులకు,దేశంలో ఉన్న క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో యు సి ఎఫ్ వన్ వైస్ ప్రెసిడెంట్ ఎవరెండ్ డి జోసఫ్,జనరల్ సెక్రటరీ రెవరెండ్ వై ఆర్ జాషువా,జాయింట్ సెక్రటరీ రెవరెండ్ కె రాజేష్ కుమార్,ట్రెజరర్ రెవరెండ్ ఎం కరుణాకర్, కన్వీనర్ రెవరెండ్ ఎస్ ప్రసన్నకుమార్, గౌరవ సలహాదారులు బ్రదర్ డి రాజు, సలహా దారులు రెవరెండ్ కొడమంచిలి ప్రసాద్ బాబు, రత్నవర్ణుడు మినిస్ట్రీస్ అధినేత ఎవరెండ్ గెడ్డం వెంకటరత్నం, ప్రవక్త బొలుపో రవికుమార్,బ్రదర్ వంగూరి అన్నవరం పలువురు యు సి ఎఫ్ వన్ దైవజనులు, మండల వ్యాప్తంగా ఉన్న సంఘవిశ్వాసులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి క్రమశిక్షణతో జీవించాలి

**వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవంలో కోనసీమ సేవా మండల్ ఆధ్వర్యంలో పలు సేవలు**
**న్యూట్రిషన్ ఫుడ్, రగ్గులు, నిత్యావసర వస్తువులు పంపిణీ**
**అడిషనల్ డిప్యూటీ డి.ఎం. అండ్.హెచ్.ఓ డాక్టర్ ఎన్. వసుంధర**







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మీఆరోగ్యం మీహక్కు అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి క్రమశిక్షణతో జీవించాలని అడిషనల్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్. వసుంధర పేర్కొన్నారు. సోమవారం వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా కోనసీమ సేవా మండల్ సిఎస్ సి 2.0 ఫౌండర్ కృపారావు ఆధ్వర్యంలో హెచ్ఐవి రోగులకు 20 రకాల న్యూట్రిషన్ ఫుడ్ తోపాటు రగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్. వసుంధర, ఏ ఆర్ టి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యూ.జే. కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుంధర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, తగిన జాగ్రత్తలు పాటించి మందులు వినియో గించడం వల్ల ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చునని పేర్కొ న్నారు. నిరాశకు లోను కాకుండా ఆశావాహక దృక్పథంతో సంతోషంగా జీవించాలని సూచించారు.ఏ.ఆర్.టి సెంటర్లో ఉన్న కౌన్సిలర్లు సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకొని మందులు వాడాలని వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ రగ్గులు పంపిణీ చేశారు. కోనసీమ సేవా మండల్ నిర్వాహకులు కృపారావు మాట్లాడుతూ 2013 వ సంవత్సరంలో రాజమండ్రి ఏ.ఆర్.టి సెంటర్ ద్వారా కోనసీమ సేవా మండల్ సంస్థను స్థాపించామని తెలిపారు. 2014 అక్టోబర్ నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సేవా సంస్థ లో సుమారు 12 వేలమంది నమోదు అయినట్లు తెలిపారు. ప్రతి ఏడాది 300 మందికి దాతల సహకారంతో న్యూట్రిషన్ ఫుడ్ ఇతర పరికరాలు అందిస్తామని వివరించారు. తమ సేవా సంస్థ ద్వారా అనేకమందికి విస్తృత సేవలు అందించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ కిరణ్, సుంకర వెంకటేశ్వరరావు, స్థానిక టీడీపి నాయకులు కుటుంబరావు, సామాజిక సేవకులు పందలపాక సత్తిబాబు, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రభాకర్, సలోమణి, బేబీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం బ్రాహ్మణుల అభివృద్ధికి కట్టుబడి ఉంది : ఆదిరెడ్డి




**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** దైవజ్ఞులైన బ్రాహ్మణుల అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజమహేంద్రవరం నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. ఆదివారం బూరుగుపూడి గేటువద్ద తోటలో భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవా సమైక్య అధ్యక్షులు పరస శ్రీను ఆధ్వర్యంలో బ్రాహ్మణ వన సమారాధనను అత్యంత భక్తిశ్రద్ధలతో ఉసిరి చెట్టు వద్ద తులసిధాత్రి శ్రీలక్ష్మీనారాయణకు ప్రత్యేక పూజలు, ఆరోగ్య ప్రదాత సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమహేంద్రవరం నగర శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, రాజానగరం నియోజకవర్గ భాజపా కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, ఏపీఆర్ చౌదరి, మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తనయుడు అభిరామ్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి తదితరులు మాట్లాడుతూ బ్రాహ్మణ వాక్కు,బ్రహ్మ వాక్కు అని గత వైసిపి ప్రభుత్వం బ్రాహ్మణులను అన్ని విధాల ఇబ్బందులు పెట్టిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు దీప,దూప నైవేద్యాల నిధులను ఐదువేల నుండి పదివేలకు పెంచిందన్నారు. బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత కల్పించి రాబోయే కాలంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వారి అభివృద్ధికి అన్ని విధాల దోహద పడు తుందన్నారు. వన మహోత్సవం సందర్భంగా బ్రాహ్మణ కుటుంబాలు ఆట, పాటలతో ఉల్లాసంగా గడిపాయి. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, బ్రాహ్మణ కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# క్వారీగోతుల ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



**ఫెన్సింగ్ ఏర్పాటు చేసి తుప్పలు తొలగించాలి**
**రోడ్డు పేరుకు 100అడుగుల మాస్టర్ ప్లాన్**
**20అడుగులు కూడా లేదు**
**మైన్స్,కార్పొరేషన్,రెవెన్యూ, పోలీసు అధికారులతో (జెఎసి)కమిటి ఏర్పాటు చెయ్యాలి**
**జిల్లా కలెక్టర్,కమిషనర్ కు బర్రే కొండబాబు వినతి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి సున్నంబట్టి లే అవుట్ రోడ్డులోని క్వారీ గోతులవద్ద జరుగుతున్న ప్రమాదాలు నివారించడానికి ఫెన్సింగ్ నిర్మించాలని,క్వారీ గోతుల్లో 120 అడుగుల వరకు నిలిచిన నీరు తోడించేందుకు పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఇకపై ఆ గోతుల్లోపడి ఎవరూ మృతి చెందకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈమేరకు ఆయన రెండు చోట్ల వినతిపత్రాలు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమండ్రి సింహాచల్ నగర్ సమీపంలోని సున్నంబట్టి లే అవుట్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న 70 అడు గుల లోతు క్వారీ గోతుల్లో నిత్యం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనదారులు పడిపోయి ప్రాణాలు కోల్పో తున్నారని, ఈ రోడ్డు పేరుకు 100 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు.కాని అక్కడ 20 అడుగుల రోడ్డు కూడా లేదని పేర్కొన్నారు. ఎడమవైపు లోతైన క్వారీ గోతులు. ఆందులో 120 అడుగుల లోతు నీరు నిలిచి ఉంటుంది.ఈ నీటివల్ల దోమలు పెరిగి సమీప ప్రాం తంలోని సింహాచలనగర్, సుబ్బారావు నగర్ తదితర ప్రాంతాల ప్రజలు డెంగీ,మలేరియా, ఫైలేరియా వంటి రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.విషసర్పాలు ఆ రోడ్డు మీద సంచరిస్తున్నాయని, రోడ్డు పక్కనే ముళ్ళ తుప్పలు పెరగడంతో వాహ నదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆ రోడ్డులో ప్రయాణం చేసేవారు ప్రమాదవశాత్తు ఆ గోతుల్లోపడి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.ఆ క్వారీ గోతులను వాటి యజమానులు పూడ్చాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎవరూ పాటించడం లేదన్నారు. గత కమిషనర్ సమక్షంలో జరిగిన సమావేశంలో క్వారీ యజమానులు అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి, నీరు తోడించేందుకు పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి అంగీకరించారు.కాని ఆచరణలోకి రాలేదు.ఆ క్వారీ స్థలాలు ప్రైవేటు యజమానులవి కాబట్టి ప్రభుత్వం ఏమీ చేయడానికి వీలు కావడంలేదు. సున్నంబట్టి లే అవుట్ రోడ్డులో క్వారీ గోతుల ప్రమాదాలు నివారించడానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. గోతుల్లోని నీరు తోడేందుకు పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి.రోడ్డు పక్కనే ఉన్న ముళ్ళ తుప్పలు తొలగించేలా దయచేసి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే మైన్స్,నగర పాలక సంస్థ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జాయింటు యాక్షన్ కమిటీ (జెఎసి) వేయాలని కోరారు. కార్యక్రమంలో బర్రే కొండబాబుతో పాటు కె.వి.ఆర్. నాగేంద్ర,రాజా, శ్రీనివాస్,బర్రే శేఖర్, సోమి నాయుడు,సిరిపురపు దుర్గ,గార సత్తిబాబు,గార రవి, టి.రాజేష్, కె.డన్ తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్క రించాలని ఎపి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారము యూనియన్ ప్రతినిధులు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధనపు కమిషనర్ ఏస్.వెంకట రమణకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూ నియన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలగా ఇంజనీరింగ్ విభాగంలో టెక్ని కల్, నాన్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యో గులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. టెక్ని కల్ ఉద్యోగులకు రూ.29,200, నాన్ టెక్నికల్ ఉద్యోగులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని ,చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షలు, వైకల్యం కలిగిన వారికి రూ.5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆదివారాలు, జాతీయ, రాష్ట్ర సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 9వ తేదీలోగా తమ సమస్యలు పరిష్కరించక పోతే 9వ తేదీ నుంచి సమ్మె చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు రాష్ట్ర ఉప అధ్యక్షులు ఏ.స్ ఏసు బాబు,రాష్ట్ర కార్యదర్శి బి.ఏసయ్య రాజు, రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ సి. ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్. ఏమ్. సాయి, కార్య దర్శిలు బి. బావాణి కుమార్, కోశాధికారి బి.శ్రీనివాస్ , బి. దుర్గ గణేష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# దొంగలించబడిన సెల్ ఫోన్లు రికవరీ



- సాంకేతిక పరిజ్ఞానంతో సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ
- ఎస్పీ డి.నరసింహకిషోర్
- ఇప్పటి వరకు చేసిన రికవరీలలో ఇదే అత్యధికం
- 5 విడతలలో 1843 రికవరీ
- సంతోషాన్ని వ్యక్తం చేసిన బాధితులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్లు మిస్సింగ్ కేసుల విషయంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పోగొట్టుకున్న మొబైల్స్ ను బాదితులకు అందజేసే నిమిత్తం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అత్యధిక సాంకేతిక పరిజ్ఞానం ను ఉపయోగించి సీ ఈ ఐ అర్ అప్లికేషన్ ద్వారా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేయడం జరిగింది. మొత్తం చాట్ బోట్ / సీ ఈ ఐ అర్ CEIR ద్వారా ఇప్పటివరకు రూ. 3,14,50,000/- విలువ చేసే 1843 సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాదితులకు అందచేయటం జరిగినది. సోమవారం ఉదయం ఎస్పీ చేతుల మీదుగా మొబైల్ ఫోన్లను సంబంధిత వ్యక్తులకు అందజేసినారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సి ఈ ఐ ఆర్ సేవలను ప్రజలు వినియోగించు కోవాలని, ఫోన్ చోరీకి గురైన మిస్సయిన వారు ఈ సి. ఈ ఐ ఆర్ అప్లికేషన్ ను ఉపయోగించుకుంటే వారు పోగొట్టుకున్న సెల్ ఫోన్ లు రికవరీ చేయటం సులభం అవుతుంది అని అన్నారు. ఇలా మిస్సైన మొబైల్ ఫోన్లు ఎవరికైనా దొరికితే వారు ఆ సెల్ ఫోన్లను వారి సొంతానికి వాడుకోవడం గానీ మరియు గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా బిల్లులు లేని సెల్ ఫోన్లలను కొనడం గాని చేయకూడదని, మీకు దొరికిన సెల్ ఫోన్లలను దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి అందజేయాలని తెలియజేశారు. జిల్లా ఎస్పీ సెల్ ఫోన్ లను రికవరీ చేసిన సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావుని, ఐటీ కోర్ టీం ఎస్సై అయ్యప్ప రెడ్డిని మరియు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఈఐఆర్ వెబ్సైటు https:// www.ceir.gov.in లో కూడా దొంగలించబడ్డ ఫోన్ ల కొరకు ఫిర్యాదు నమోదు చేసుకోగలరని తెలియచేయడం జరిగింది.




## డాక్టర్ నిర్లక్ష్యంతో చూపు కోల్పోయిన వృద్ధురాలు

### - హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగిన బాధితురాలి బంధువులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ నిర్లక్ష్యంతో ఒక వృద్ధురాలు చూపు కోల్పోయిన సం ఘ టన రాజమహేంద్రవరంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం కాతేరు గ్రామానికి చెందిన బొబ్బాది అమ్మాజీ నవంబర్ 11వ తేదీన రాజమ హేం ద్రవరం దేవి చౌక్ లో ఉన్న బుద్ధుడు ఆస్పటల్ లో కంటి చూపు ఆపరేషన్ నిమిత్తం జాయిన్ అయ్యారు. కంటి చూపు ఆపరేషన్లు హాస్ప టల్ డాక్టర్ సజ్జాశ్వేత చేశారు. ఆపరేషన్ అనంతరం ఆపరేషన్ చేసిన కుడి కన్ను పూర్తిగా చూపు కోల్పోవడంతో డాక్టర్ని ప్రశ్నిం చగా హెల్మెట్ పెట్టుకొని బయటికి వెళ్లిన వ్యక్తి ప్రమాదంలో మృతి చెందితే ఎవరు బాధ్యులు అని బాధ్యత రాహిత్యంగా నిర్లక్ష్యంగా సమా ధానం చెప్పినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. చూపు కోల్పోయిన వృద్ధురాలి కి తగిన న్యాయం చేయాలని కోరుతూ వృద్ధురాలు బంధు వులు హాస్పటల్ ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వృద్ధురాలికి తగిని న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని పేర్కొన్నారు.



## భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కరపత్ర ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద జిల్లా ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘాలు మరియు అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి జరుగు కార్యక్రమాల సంధర్బంగా దేవిచౌక్ రత్నం ప్రింటర్స్ కార్యాలయం కరపత్ర ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ జిల్లాలో గల ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,సీనియర్ సిటిజన్స్, యువకులు, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాలనాయకులు, ఎన్జీవోలు మైనార్టీ నాయకులు మరియు అంబేద్కర్ అభిమానులు ప్రతి ఒక్కరు విచ్చేసి ఘన నివాళి అర్పించవలసిందిగా వారు కోరారు. ఆవిష్కరణలో తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్,ధారా యేసురత్నం,ఎంపీడీ కృపావరం,ఉసురుమర్తి రామారావు,అర్ధాల కుమార్ బాబు పాల్గొన్నారు.





# ఫుడ్ సేఫ్టీ నిర్లక్ష్యం.. అధికారులు చోద్యం

- పారిశుధ్యం లేకపోవుట నగరం అనారోగ్యాల మయంగా మారుట
- రాజమండ్రి కమిషనర్లు సేద తీరుతున్నారు తప్ప.. అభివృద్ధిపై దృష్టి లేదు
- పెండ్యాల కామరాజు ఆరోపణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నగర పాలక సంస్థ నిర్లక్ష్యానికి ప్రజలు అనారోగ్యాలకు బలవుతున్నారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి ) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు తీవ్ర ఆవేదన చెందారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో ప్రమాద కరమైన రాసాయినాలు ఆహార ప్రధార్ధల్లో కలిపి వినియోగ దారులకు విక్రయాలు యదేచ్ఛగా జరుపుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని , అవినీతి మత్తుకు బానిసలుగా మారి చోధ్యం చూస్తున్నారని, కొన్ని హోటళ్ళు, మాల్స్ పై అప్పుడప్పుడు మొక్కుబడిగా దాడులు చేస్తు డ్యూటీ చేస్తున్నట్టు ఉనికిని ప్రదర్శించు కుంటున్నారని ,రాజమండ్రిలో అనేక మాల్స్ లో గడువు ముసిన వాటిపై రీ లేబుల్స్ అచ్చు వేస్తు అక్రమ వ్యాపారాలు సాగిసన్నా పట్టించున్న దాఖలాలు లేవని, రోజుల తరబడి మాల్స్ ల్లో కూరగాయలు, మాంసం నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతున్నా సంబంధిత యంత్రాంగం గుడ్డి కబోతుల వలే వ్యవహరిస్తు న్నారని ,నగరంలో దొరికే మటన్ కు సంబందించి నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితమైన నిబంధనల మేరకు అమలు కావటం లేదనే బలమైన అనుమానాలు వున్నాయని, కొన్ని కొన్ని మాంసపు దుకాణాల్లో మటన్,బీఫ్ కలిపి క్రైమాగా విక్రయిస్తున్నట్టు గాను ,కొన్ని హోటళ్ళలో మటన్ కు సమానంగా బిఫ్ కలుపుతున్నట్టు మా వద్ద కొంతమేరకు సమాచారం వుందని , మాంసపు దుకాణాల వద్ద పారిశుధ్యం సజావుగా లేకపోతున్నా ఆరోగ్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహారిస్తు అవినీతి కాసుల మైకంలో జోగుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు . రాజమండ్రి నగరంలో రోజు రోజుకు పారిశుధ్యం అడగంటి పోతుందని , ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల మురుగును , కొన్ని విష పూరిత రసాయనాలను , వ్యర్థ పరికరాలను నేరుగా పెద్ద పెద్ద డ్రైనేజీ ల్లోను, గోదావరి లోను కలిపేస్తున్నారని , ప్రమాద కరమైన పారిశ్రామిక వ్యర్థాలు కూడా డ్రైనేజీ లోను , గోదావరి లోను కలుస్తున్నాయని , రాజమండ్రి లో నిత్యం అనారోగ్య సమస్యలకు ప్రజలు గురవ్వటానికి నగర పాలక సంస్థ అధికార యంత్రాంగమే ప్రధాన కారణం అని, అధికారులు అవినీతికి బానిసలుగా మారిన కారణంగా దిగువస్థాయి సిబ్బంది అధికారుల మాటకు విలువ ఇవ్వటం లేదని , ఉన్నత అధికారుల ఆదేశాలను అమలు చేసే సిబ్బంది రాజమండ్రి నగర పాలక సంస్థలో నేడు లేక పోయారని , అవినీతి అక్రమాలకు రాజమండ్రి నగర పాలక సంస్థ కేంద్ర బిందువుగా మారిందని, ఏళ్ల తరబడి ఖచ్చితమైన ఆడిట్ జరగకపోవటం ఇందుకు ఒక కారణంగా బావించాలని, రాజమండ్రి నగర పాలక సంస్థ లో గల టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖల పనితీరు మొత్తం అవినీతి కూపంగా మారిపోయిందని , పుష్కల ఘాట్ వంటి రేవుల్లో పందులు విహారిస్తున్నాయంటే రాజమండ్రి నగర పాలక సంస్థ సేవల పట్ల ప్రజలు విమర్శలు బాహటంగానే గుప్పిస్తున్నారని , కాలువల్లో పూడికలు తీయకుండా ఏళ్ల తరబడి నత్తనడక పనులు సాగిస్తున్నారని , కొన్ని కొన్ని అపార్ట్మెంట్ ల నుండి నేరుగా మల మూత్ర విసర్జనలు నేరుగా రోడ్ల పైకి వస్తున్నా ఆరోగ్య శాఖ వారు నోటీసులు కూడా జారి చేయకుండా వారి నుండి కూడా ముడుపులు తీసుకోవడం బాధాకరమని, రాజమండ్రి ప్రజలు ఆరోగ్య కరమైన పరిశుభ్రత గల మంచినీరు ను త్రాగే అదృష్టం ఇక్కడ స్థానిక ప్రజకు లేకపోవటం రాజమండ్రి ప్రజల దురదృష్టం అని ఆయన నేరుగా విమర్శించారు. రాజమండ్రి నగర పాలక సంస్థ పై గత 20 ఏళ్ల నుండి నేటి వరకు జరిగిన నిధులు ఖర్చు పైన , ప్రత్యేకంగా విడుదలైన నిధులు ఖర్చు పైన సి బి ఐ కన్నా మెరుగైన ప్రత్యేక అధికారులు గల ధర్యాప్తుకు ఆదేశిస్తే భారతదేశంలో గల నగర పాలక సంస్థల్లో నేటి వరకు చూడని , వినని బారి కుంబకోణాలు వెలుగుచుసే అవకాశాలు ఉన్నాయని , ఇద్దరు ప్రజా ప్రతినిధులు పాత్ర కూడా ప్రస్పుటంగా వినపడొచ్చునని , గడిచిన 20 ఏళ్లలో సుమారు 1000 కోట్లు వరకు ప్రజాధనం అవినీతి మాఫియాకు చేరిందని చెప్పవచ్చును. ఆ స్థాయి నిధులు దుర్వినియోగంలో కనీసం 20% కూడా రాజమండ్రి నగరం అభివృద్ధికి నోచుకోక పోవటం బాదాకారని, రాజమండ్రి నగర పాలక సంస్థలో కొంతమంది దిగువస్థాయి సిబ్బందిని దూర ప్రాంతాలకు బదిలీ చేస్తే ఫైళ్ళలో దాగి వున్న అక్రమాలు, అవినీతి కంపు భహిర్గతం అవుతుందని , రాజమండ్రి లో మెరుగైన పారిశుధ్యం,త్రాగునీటి సరఫరాపై దృషి సారించాలని,రాజమండ్రికి ఈ మధ్య కాలములో వచ్చిన కమిషనర్లు సేద తీరుచున్నారు తప్ప అభివృద్ధిపై దృష్టి సారించలేక పోవుచున్నారని అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు తీవ్ర మనస్థాపాన్ని వ్యక్తపరిచారు. సభకు అర్పిసి తూర్పు గోదావరి జిల్లా సీనియర్ సెక్యులర్ డి వి ఆర్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ గుడ్ల సాయి దుర్గా ప్రసాద్,వల్లి శ్రీనివాసరావు, దోషి నిషాంత్,సుంకర వెంకట భాస్కర రంగారావు, దోషి సుజల్,బసా సోనియా,శీరపు నాగేశ్వరి, అడపా శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాలికా సదనంలో చల్లా జన్మదిన వేడుకల్లో

# చిన్నారులకు దుప్పట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు జన్మదిన వేడుకలు స్త్రీ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికా సదనంలో ఘనంగా జరిగాయి. ప్రముఖ న్యాయవాది నూకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు జరిగాయి. బాలిక సదనంలో ఉన్న చిన్నారుల సమక్షంలో చల్లా శంకర్రావు జన్మదిన వేడుకలు సామాజిక సేవా కార్యక్రమాల నడుమ సాగాయి. బాలిక సదనంలో ఉన్న చిన్నా రులందరికీ దుప్పట్లు, పండ్లు, స్వీట్లు చల్లా శంకర్రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చల్లా శంకర్రావు మాట్లాడుతూ చిన్నారుల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాలిక సదనం లాంటి సంస్థ ఉన్నట్లు తనకు ఇంతవరకు తెలియదని అన్నారు. ఏదైనా అవసరతలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సహా యం అందిస్తానని తెలిపారు. నూకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి ఒక సంస్థ ఉన్నట్లు అందరికి తెలియాలన్న ఉద్దేశంతో ఇక్కడ జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నన్నయ్య విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ఫ్రొఫెసర్ డాక్టర్ ఎం.గోపాలకృష్ణ, న్యాయవాది ఎస్. వి.మణికంఠ, సైకాలజి విద్యార్థులు దేవి అలేఖ్య, కిరణ్, లహరి, తబస్సుం, నవీన్,న్యాయ విద్యార్థులు కుమార్, వెంకటేష్, బాలికా సదనం సూపరింటెండెంట్ రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం

### - పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు



**దివాన్ చెరువు, విశ్వం వాయిస్ న్యూస్:** ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారిని కాకుండా ఎయిడ్స్ వ్యాధిని ద్వేషించాలని పీఎంపీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో దివాన్ చెరువు వద్ద హెచ్ఐవీ ఎయిడ్స్ ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీ ని ప్రారంభించిన వీబీటీ రాజు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణకు మన పీఎంపీ లు ఈ సంవత్సరం డబ్ల్యూ హెచ్ఓ నినాదం అయిన 'సరైన దారి ఎంచుకోండి నా ఆరోగ్యం నా హక్కు' ప్రకారం ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ హెచ్ఐవీ సోకిన వారు ఏ ఆర్ టీ మందులతో సంపూర్ణ ఆరోగ్య వంతులవుతారని, పౌష్టికాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా మందులు. వాడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశా ధికారి ఎస్ వేణుగోపాల్, రాష్ట్ర మీడియా కన్వీనర్, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం,జిల్లా కోశాధికారి పి చిన్ని, జిల్లా గౌరవ అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు రహమాన్ ఖాన్, సహాయ కార్యదర్శి ఎ ధనుంజయరావు,మట్టా రమేష్, యు ప్రసాద్ బాబు, జిల్లా లోని అన్ని మండలాల సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని పెట్రోల్ బంకు యజమానులు

### సిపిఐ ఎంఎల్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దే నాగరాజు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలో పెట్రోల్ బంక్ యజమానులు నిబంధనలు పాటించడం లేదని సిపిఐ ఎంఎల్ మండల అధ్యక్షుడు సిద్ది నాగరాజు అన్నారు. మండల కేంద్రం సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యాలయం నందు జరిగిన మీడియా సమావేశంలో సిద్దే నాగరాజు విలేకరులకు తెలియజేస్తూ మండలంలో ఉన్న పెట్రోలు బంకుల యజమానులు నిబంధనలు పాటించడం లేదని జిల్లా పౌరసరాఫరాల శాఖ, సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పెట్రోల్ బంకుల్లో రికార్డుల నిర్వహణ,మూత్రశాలల ఏర్పాటు, మంచి నీరు తాగవచ్చు లేదా బాటిల్స్‌లో తీసుకు వెళ్లవచ్చుననే వసతి తదితర అంశాలను సంబంధిత అధికారులు ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవని నాగరాజు అన్నారు. ఇందన నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ మండలంలో తనిఖీలు తూతూ మంత్రంగానే నడుస్తున్నాయని అన్నారు. వినియో గదారులు ఫిర్యాదులు చేయడానికి అనుగుణంగా పెట్రోలు బంకుల్లో సెల్‌ఫోన్ నంబర్లను ఏర్పాటు చేయాల్సి ఉన్నా గానీ మండలంలో ఏ బంకుల్లోనూ అధికారుల నిబంధనలు పాటించిన సందర్భాలు లేవని అన్నారు. స్త్రీలకు, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు,మూత్ర శాలలు ఏర్పాటు చేయాలని,వాహనాల టైర్లలో గాలి ఉచితంగా నింపే వసతి కల్పించాలని ఆదేశాలు ఉన్నా మండలంలో ఇవేవీ కనిపించడం లేదని అన్నారు. పెట్రోల్ బంకుల యజమానులు కొలమానంలో మోసాలకు పాల్పడినా సంబంధిత అధికారులు చర్యలు ఏనాడు తీసుకున్న సందర్భాలు లేవని అన్నారు. క్వాలిటీ, ప్యూరిటీ చెక్ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తిని,సరైన పరిమాణాన్ని సరైన ధరతతో 24 గంటలూ వినియోగదారులకు పెట్రోల్ బంకుల్లో అందించాల్సి ఉన్నా గానీ రాత్రి 11 గంటలు దాటితే బంకుల్లో ఇంధనం దొరకడం లేదని పలువురు ఆవేదన చెందు తున్నారని నాగరాజు అన్నారు. రాజమ హేంద్ర వరం అత్యవసర పరిస్థితుల్లో రాత్రి సమయంలో వైద్య సేవలు పొందడానికి పెట్రోల్ బంకులకు వెళ్లేసరికి వినియో గదారులకు పెట్రోల్ బంకులో సిబ్బంది ఇంధనం అందించకపోవడంపై పలువురికి ప్రాణా పాయ పరిస్థితులు ఎదురైన సందర్భాలు లేకపోలేదని అన్నారు. ఏ పెట్రోల్ బంకులో అయినా వినియో గదారుడు పెట్రోల్ లేదా డీజిల్ నాణ్యతను ఉచితంగా తెలుసుకునేందుకు ఫిల్టర్ పేపర్ టెస్ట్ అడగవచ్చునని అధికారుల ఆదేశాలు ఉన్నాయి. క్వాంటిటీ పైన అనుమానం ఉంటే అది కూడా చెక్ చేయించుకోవచ్చునని అధికారులు బహిరంగంగానే చెప్తున్నారని అన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ రోడ్ల పైన తరుచూ ప్రమాదాలు జరుగు తుంటాయని ప్రజలు రోడ్డుపై వెళ్లే సమయంలో ఎక్కడైనా ఎవరైనా ప్రమాదం బారినపడితే సమీపంలోని పెట్రోల్ బంకుకు తీసుకువెళ్లి ఫస్ట్ ఎయిడ్ అడగవచ్చునని అధికారులు చెబుతున్నారు. కానీ మండలంలో పెట్రోల్ బంకుల్లో ఫుల్ ఫస్ట్ ఎయిడ్ కిట్ కలిగి ఉన్న సందర్భాలు లేవని అన్నారు. ఎమర్జెన్సీ కాల్ అత్యవసరమై ఫోన్ కాల్ చేసేందుకు కూడా పెట్రోల్ బంకుకు వెళ్లవచ్చు అత్యవసర సమయంలో స్నేహితుడికి లేదా ప్రమాదం బారిన పడిన వ్యక్తి కుటుంబ సభ్యులకు లేదా ఎవరికైనా ఫోన్ చేయడానికి పెట్రోల్ బంకుల యజమానులు ఉచిత కాల్ సౌకర్యం ఉంటుందనీ అయినా గానీ అలాంటి సౌకర్యాలు ఏమి మండలంలో పెట్రోల్ బంకుల్లో జాడ లేదని అన్నారు. పెట్రోల్ బంకుల్లో సలహా, ఫిర్యాదు పుస్తకాన్ని ఎల్లప్పుడూ వినియోగదారులకు అందుబాటులో ఉంచాలనీ దీన్ని కస్టమర్లకు తెలియజేయాలనీ, పనివేళలు, సెలవుల పట్టికను వినియోగదారులకు తెలియజేసేలా బోర్డు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నాయని టాయిలెట్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలనీ డీలర్, చమురు కంపెనీ సిబ్బంది పేరు,ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచాల్సి ఉంటుందని శిక్షణ పొందిన సిబ్బందితో పాటు భద్రతా సాధనాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని పెట్రోల్ పంప్‌ను శుభ్రంగా ఉంచాలని 24 గంటలు నీటి సౌకర్యం కలిగి ఉండాలని ఈ-సేవలను పెట్రోల్ బంకులు ఖచ్చితంగా అందించాల్సి ఉంటుందని అన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు ఈ నిబంధనలను పాటించకపోతే,వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చునని మొదటి ఉల్లంఘన కింద 15 రోజుల పాటు ఇందన అమ్మకాలను రద్దు చేయొచ్చుని,రెండో నిబంధన కింద పెట్రోలు బంకును 30 రోజుల పాటు ఇందన అమ్మకాలను రద్దు చేయొచ్చుననీ,మూడోసారి నిబంధనలను అతిక్రమిస్తే పెట్రోల్ పంపు డీలర్ షిప్‌ను రద్దు చేయొచ్చునని అధికారులు చెబుతున్నా మండలంలోని పెట్రోల్ బంకుల యజమానులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని సిపిఐ ఎంఎల్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు అన్నారు.

# రాఘవరావుకు పాత్రికేయ మిత్ర బిరుదుతో సత్కారం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద జిత్ మోహన్ మిత్ర కళా వేదికపై జిత్ మోహన్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సీనియర్ పాత్రికేయుడు బి.వి రాఘవరావు కు పాత్రికేయ మిత్ర బిరుదుతో సత్కారం చేసారు. సినీ సంగీత విభావరి నిర్వహించారు. సిహెచ్ విశ్వనాథ్ జ్యోతి ప్రకాశనం చేసారు. జిత్ మోహన్ మిత్ర అధ్యక్షత వహిస్తూ, గడిచిన ముప్పై ఏళ్లుగా జర్నలిజంలో ఉంటూ ఎన్నో కార్యక్రమాలను వార్తలుగా అందించారని, ముఖ్యంగా తన కార్యక్రమాలను వార్తలుగా అందిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొంటూ రాఘవరావు పాత్రికేయ రంగంలో ఉన్నత విలువలతో పనిచేసి నిస్వార్ధంగా తన సేవలతో అందరి మదిలో నిలుస్తారని కొనియాడారు. జిత్ మోహన్ మిత్ర బృందం తరపున రాఘవరావు ని పాత్రికేయ మిత్ర బిరుదు అందించి ఘనంగా సత్కరించారు. పిచ్చుక రాంబాబు సన్మానపత్రం చదివారు. ఆత్మీయ అతిధులుగా పాల్గొన్న సమాజ సేవకులు నిమ్మలపూడి గోవింద్, కళారత్న పివిఎస్ కృష్ణారావు, వి జగపతి, అల్లు బాబి, ఏ ఎస్ ఆనంద్, లతో పాటు సమాచారం రవి, రామ్ నారాయణ మాట్లాడారు. డా. గిరజాల సోమరాజు నాయుడు,నాగేంద్ర, డి.యస్.శ్రీనివాస్, డా రమేష్, గుంటూరి శ్రీనివాసరావు, సుక్కిరెడ్డి శ్రీనివాస్, మైదవోలు హర విజయ కుమార్, ఫణి, పి.వి.యస్. ప్రసాద్, తాళం మణిధర్, గంధం గౌతమ్, సూర్య సిద్ధాంతి,తదితరులు పాల్గొన్నారు. పోస్టల్ ప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిత్ మోహన్ ఆర్కెస్ట్రాచే ఔత్సాహిక గాయకులతో సంగీత విభావరి జరిగింది. డా హేమ నళిని, డా హరి,డా వంక బాలకృష్ణ,చి హర్ష శ్రీ వైభవ్, పోస్టల్ ప్రసాద్ తదితరులు గీతాలు ఆలపించారు.



## జ్యోతి పూర్వజ్ స్టైల్ హైప్ !

జ్యోతి పూర్వజ్ వినోద రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. జ్యోతిక ప్రముఖ ప్రాజెక్టులలో తన పాత్రలకు పేరుగాంచింది. సప్లయర్ శంకర దియా (2020) మరియు జెర్సీ నంబర్ 10 (2023) ఆమె ప్రముఖ రచనలలో కొన్ని. ఆమె టెలివిజన్ మరియు సినిమా రెండింటిలోనూ గణనీయమైన ప్రభావాన్ని చూపింది. జోగుల అనే టెలివిజన్ షోతో ఆమెకు పెద్ద బ్రేక్ వచ్చింది. ఈ షోలో ఆమె దేవకి అనే సరోగసి తల్లి పాత్రను పోషించింది. ఈ పాత్ర ఆమెకు పెద్ద గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇది ఆమె విజయవంతమైన నటనా వృత్తికి నాంది. కన్నడ సినిమాలో జ్యోతి తన విస్తృతమైన నటనా నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఆమె ఎన్నో చెప్పుకోదగ్గ చిత్రాల్లో నటించింది. సోషల్ మీడి యాలో జ్యోతి తన జీవితం మరియు కెరీర్ యొక్క సంగ్రహావలోకనాలను పంచుకుంది. ఆమె ఇటీవలి పోస్ట్‌లలో ఆమె ప్రతి డ్రెస్‌లో అద్భుతంగా కనిపిస్తుంది.

## పుష్ప 2 పూనకాలు..!



రిలీజ్ ముందు ఒక సినిమాను ఆడియన్స్‌లో ఎంత ఎక్కించాలో మన మేకర్స్‌కు బాగా తెలుసు. అందుకే వేరే భాషల సినిమాలు రిలీజ్ టైం కన్నా మన తెలుగు సినిమాల పాన్ ఇండియా రిలీజ్ టైంలో హంగామా ఒక రేంజ్‌లో ఉంటుంది. సినిమా తీయడం గొప్ప కాదు ఆ సినిమాను ఇలా ప్రతి ఆడియన్‌కు తెలిసేలా ప్రమోట్ చేయడం గొప్ప విషయం ఆ విషయంలో అందరు సక్సెస్ అవుతున్నారు. ఈ క్రమంలోనే 3 రోజుల్లో రిలీజ్ కాబోతున్న పుష్ప 2 బజ్ ఒక రేంజ్‌లో ఉంది. ఎక్కడ చూసినా.. ఎవరిని టచ్ చేసినా పుష 2 గురించి మాట్లాడుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా అయితే పుష్ప 2 పూనకాలతో రచ్చ చేస్తుంది. పుష్ప 2లో ఈమధ్యనే శ్రీలీల చేసిన దెబ్బలు పడతాయ్ రో సాంగ్ రిలీజ్ చేశారు. ఆ సాంగ్ ఇలా రిలీజ్ అయ్యిందో లేదో అలా వైరల్ అయ్యింది. ప్రతి ఒక్కరు తమ సోషల్ మీడియాలో ఈ సాంగ్‌ని వాడేస్తూ రీల్స్ చేస్తున్నారు. ఇక లేటెస్ట్‌గా రిలీజైన పీలింగ్స్ సాంగ్ కొత్తగా ట్రెండింగ్ లోకి వచ్చింది. దెబ్బలు పడతాయ్ రో వేడి తగ్గక ముందే పీలింగ్స్ సాంగ్ పిచ్చెక్కించేందుకు వచ్చింది. ముఖ్యంగా పక్కా మాస్ మసాలా సాంగ్‌గా వచ్చిన ఈ పాటలో రష్మిక అందాల ప్రదర్శన ఆ సాంగ్‌ని మళ్లీ మళ్లీ చూసేలా చేస్తుంది. ఈ సాంగ్‌ని కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. ఇలా సినిమాలో సాంగ్స్ రిలీజ్ కు ముందే ట్రెండింగ్‌లో ఉంటే ఆ సినిమాకు ఎంత పాజిటివ్ బజ్ వస్తుందో చెప్పాల్సిన పని లేదు. అందుకు తగినట్టుగానే ఈ సాంగ్స్ ఉండటంతో అంచనాలు మరింత పెరిగాయి.

## మంచు వారసుల జోరు!



సినీ కుటుంబం నుంచి మరొక తరం వెండితెరకు పరిచయమవుతోంది. ప్రముఖ నటుడు, నిర్మాత మంచు విష్ణు నిర్మాణంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'కన్నప్ప'లో మంచు కుటుంబానికి చెందిన అరియానా – వివియానాలు సినీ రంగంలోకి అడుగు పెడుతున్నారు. ఈ సందర్భంగా, విష్ణు వారి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు. వీరిద్దరి పుట్టినరోజు సందర్భంగా విష్ణు సోషల్ మీడియా వేదికగా వారి ఫోటోలను విడుదల చేశారు. "నా చిన్ని తల్లుల స్క్రీన్ పై మ్యాజిక్ చేయడం అందరికీ ఎంతో నచ్చుతుంది. మీ అందరికీ మా కుటుంబం నుంచి ఇది గర్వించదగిన రోజు. హ్యాపీ బర్త్‌డే అరి, వివి" అంటూ ట్వీట్ చేశారు. అందులో వారి నాట్య నైపుణ్యాన్ని హైలైట్ చేస్తూ, శివుడి భక్తిగా వారి పాత్రకు ప్రాధాన్యతను వివరించారు. ఈ చిత్రంలో అరియానా, వివియానాల పాత్రలు ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తాయని తెలుస్తోంది. పోస్టర్‌లో వాళ్ల కళాత్మక నృత్య నైపుణ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా కనిపిస్తున్నాయి. 'కన్నప్ప' కథ నేపథ్యానికి తగిన రీతిలో వీరి పాత్రలు చక్కటి ప్రాధాన్యతను సంతరించుకున్నాయని అనిపిస్తోంది. మరోవైపు, మంచు మోహన్ బాబు తమ మనవరాళ్ల చిత్రరంగ ప్రవేశంపై ఆనందం వ్యక్తం చేస్తూ, "ఇండస్ట్రీలో తమ ప్రతిభను చాటుకునే అవకాశాన్ని వీరు సద్వినియోగం చేసుకుంటారని నమ్మకంగా ఉన్నా. వారి నటన వారసత్వం మా కుటుంబానికి మరింత గౌరవాన్ని తెస్తుంది" అని పేర్కొన్నారు. ఈ చిత్రం కోసం మంచు విష్ణు భారీగా ఖర్చు చేస్తున్నారు.

---

పిడియస్ బియ్యం స్మగ్లింగ్‌కు ఏపీలో పోర్టులు

## అడ్డాగా మారడం వెనుక గత ప్రభుత్వ నిర్వాకం

**- రేషన్ బియ్యం అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పేదల ఇళ్లలో ఉండాల్సిన రేషన్ బియ్యం విదేశాలకు ఎగుమతి అవ్వడం, అది కూడా కాకినాడ పోర్టు ద్వారానే జరుగుతుందని మంత్రులే చెబుతుండటం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది పిడియస్ బియ్యం స్మగ్లింగ్‌కు ఏపీలో పోర్టులు అడ్డాగా మారడం వెనుక గత ప్రభుత్వ నిర్వాకం స్పష్టంగా కనబడుతోంది.లక్షల టన్నుల బియ్యం అడ్డదారిలో విదేశాలకు తరలిపోతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు లేదు.అసలు స్మగ్లింగ్ కోసమే గత వైసీపీ ప్రభుత్వం రేషన్ వాహనాల స్కీమ్ తీసుకొచ్చిందా అని పిస్తోంది.అక్రమ బియ్యం దందా వెనుక బడా కంపెనీలు, మాఫియా లీడర్లు కారణంగానే పెద్ద ఎత్తున బియ్యం రాష్ట్ర సరిహద్దులు దాటుతుందని ప్రజలు నమ్ముతున్నారు. పిడియస్ బియ్యం అక్రమదందాకు, మాఫియాకు కూటమి ప్రభుత్వం చెక్ పెట్టాలి అని కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.

### బీసీల అభ్యున్నతే లక్ష్యం : అలమండ చలమయ్య.

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో దాకమర్రి లోవరాజు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ కమ్యూనిటీ హాల్లో నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన బీసీ ఉపకులాలకు సంబంధించిన నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అలమండ చలమయ్య మాట్లాడుతూ ఏలేశ్వరంలో ఈ సమావేశంలో బీసీ సోదరుల అభ్యున్నతే లక్ష్యంగా పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని నిర్ణయించుకున్నామని ఆయన తెలిపారు.ఏలేశ్వరం జనాభాలో సగానికి పైగా ఉన్న బలహీనవర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయడంతో పాటు ఆర్థికంగా వెనకబడిన వారికి సహాయం చేయడానికి తాము పని చేస్తామని మీడియాకు తెలిపారు.పార్టీలకతీతంగా అందరూ ఒకే తాటిపైకి వచ్చి ఐక్యతను చాటడానికి తామందరూ సిద్ధంగా ఉన్నామని పలు బీసీ సంఘాల నాయకులు ఈ సమావేశంలో తీర్మానించుకున్నట్లు తెలిపారు.

## భట్టిప్రోలు మండల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం




**భట్టిప్రోలు, విశ్వం వాయిస్ న్యూస్:** భట్టిప్రోలు మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం హాలు నందు ప్రకృతి వ్యవసాయమునకు సంబంధించి మాస్టర్ ట్రైనర్ నీలం ప్రకాష్ కుమార్ అధ్యక్షతన సమావేశము జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాణిశ్రీ పాల్గొని ఆర్డీఎస్ కిడ్స్ ను ఏవిధంగా రైతులు వాడాలి వాటి వల్ల ఉపయోగాలు ఏ విధంగా ఉన్నాయి అని వివరించారు.ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేకమంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. రాబోవు రోజుల్లో 100 శాతం రైతులు ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా అందరూ ప్రోత్సహించాలని ఆమె అన్నారు. ఎంపీడీవో ఎస్. వెంకటరమణ మాట్లాడుతూ మన ప్రాంతంలో రైతులందరూ ప్రకృతి వ్యవసాయం దీశగా అడుగులు వేయడానికి అందరూ కృషి చేయాలని, అదేవిధంగా ప్రతి సోమవారం మన కార్యాలయం ముందు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించినటువంటి కూరగాయల మార్కెట్ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.ఏ పి ఎం.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ సమైక్య సంఘంలో ప్రకృతి వ్యవసాయం ను ప్రోత్సహించే దిశగా డ్వాక్రా యార్మినేటర్స్ ద్వారా రైతులందరు కు తెలియజేస్తామని అన్నారు.తదనంతరం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాణిశ్రీ ఆర్డీఎస్ స్కిట్స్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏవో వీరయ్య,ఈఓపిఆర్డి ఊహారాణి,మాస్టర్ ట్రైనర్ నీలం ప్రకాష్ కుమార్ ,వెల్లటూరు యూనిట్,సూరేపల్లి యూనిట్,ఐలవరం యూనిట్ల ఐసిఆర్పి ఎస్ లు ఎల్ 1,ఎల్ 2లు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అవయవ దానానికి అంగీకారం పత్రం

**- చనిపోయిన తరువాత నలుగురుని బతికించాలి.**
**- దానకర్త కంచర్ల చక్రధర్**

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** ద్రాక్షారామం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త,రక్తదాన, నేత్రదాన మోటివేటర్ కంచర్ల చక్రధర్ రావు (చక్రి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు తొగరుమూర్తి ఆధ్వర్యంలో తన 50 వ పుట్టినరోజు పురస్కరించుకొని అవయవ దానానికి అంగీకార పత్రం అందజేశారు.కాకినాడ డాక్టర్ బాదం బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ దీవి రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తొగరు మూర్తి తెలిపారు.ఈ సందర్భంగా తొగరుమూర్తి మాట్లాడుతూ అవయవదానంతో మరణించిన తర్వాత ఎనిమిది మందికి పునర్జన్మ ఇవ్వచ్చునని అన్నారు.మనం చనిపోయాక వ్యర్థ పదార్థంగా మట్టిలో కలిసిపోవడం కంటే మనలోని అవయవాలు ఎవరికో ఒకరికి ఉపయోగపడతాయంటే అంతకంటే కావలసింది ఏముంటుంది.మనిషి చనిపోయాక కూడా తన కళ్ళు లోకాన్ని చూడాలంటే నేత్రదానం ద్వారానే జరుగుతుందని తెలిపారు. భారతదేశంలో కళ్ళు లేని వారు లక్షల్లో ఉన్నారు మనం చనిపోయాక మట్టిలో కలపకుండా వేరే వాళ్ళకి నేత్రదానం చేయాలని,ప్రతి ఒక్కరు చక్రధర్ ని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని తొగరు మూర్తి పిలుపునిచ్చారు.ఈ



సందర్భంగా అవయవదాత చక్రధర్ మాట్లాడుతూ తన కళ్ళు కాలేయం మూత్రపిండాలు గుండె ఊపిరితిత్తులు ప్యాంక్రియాస్, ఇతర అవయవాలు మార్పిడికి లేదా వైద్యశాస్త్ర పరిశోధనకు తను చనిపోయిన తరువాత పదిమందికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని తన అవయవాల్ని దానం చేస్తున్నట్టు, తన పుట్టినరోజు సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా అవయవదాతను స్ఫూర్తిగా తీసుకుని మరి కొంతమంది నేత్రదానానికి, అవయవదానానికి ముందుకు రావాలని తొగరుమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి,నేత్రదాన మోటివేటర్ నరాల రాధాకృష్ణ,డివిఎస్ రాజు,పేపకాయలు రాంబాబు,దెయ్యాల సత్యనారాయణ,సుంకర చిన కాపు,మహమ్మద్ గౌస్, పెండ్యాల శ్రీధర్,గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ

## ఉన్నత విద్యను అభ్యశించాలి

**- అందరూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలి**
**- జాతీయ మాల మహానాడు అధ్యక్షులు పండు అశోక్‌కుమార్**





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోడసకుర్రు కమసాల మామిడి సెంటర్ నందుమాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పివి రావు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు పండు అశోక్ కుమార్ విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు ఉన్నతమైన విద్యను అభ్యసించి అంబేద్కర్ ఆలోచన విధానం,పివి రావు పోరాట స్ఫూర్తి ద్వారా ముందుకు తీసుకెళ్లిన నాడే మన హక్కులను సాధించుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరం స్వేచ్ఛ సమానత్వం తోటి, మన హక్కులను సాధింకెచుకోగలుగుతున్నామంటే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ప్రసాదించారు కాబట్టే ఇవాళ మహిళలు అన్ని రంగాల్లోని ముందుకు వెళ్తున్నారని అటువంటి మహనీయుడు ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మోసుగంటి దుర్గారావు, మాజీ సర్పంచ్ సాపే ధర్మరాజు, మాల మహానాడు నాయకులు జల్లి శ్రీనివాసరావు, అంబటి శ్రీను, ఎలకతోరి గోపాలం, ముత్తా బత్తుల శ్రీమన్ రాజు, రొక్కాల నాగేశ్వరరావు, అంబటి లక్ష్మణరావు, నాగవరపు ఈశ్వరరావు, పులిదిండి వెంకన్న బాబు, తిరు కోటి బాలాజీ, నాగ బత్తుల సురేష్, జల్లి రాధాకృష్ణ, విప్పర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com